DATE: 12-02-2022

prajamantalu, Jagitial

శనివారం 12 ఫిబ్రవరి, 2022



# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 231
పేజీలు - 10
వెల: రూ 5/-

prajamantalu.com



అప్రమత్తంగా వుండండి
మేడారం జాతరలో జాగ్రత్తలే ముఖ్యం

2లో



హామీలు అమలు చేయలేకపోతున్న మోడీ
ప్రజలను తప్పదోవ పట్టించేందుకే విభజన అంశం

2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# కేంద్రంతో యుద్ధానికి సిద్ధమే

## ఢిల్లీ కోటలు బద్దలు కొడతాం

## మా జోలికి వస్తే ఊరుకునేది లేదు

ఇది పోరాటాల గడ్డ.. నేను పులిబిడ్డను

జాతీయ రాజకీయాల్లోకి వస్తే నీ అడ్రస్ లేకుండా చేస్తా

- విద్యుత్ సంస్కరణలు అమలు చేసేది లేదు
- బాయిలకాడ మీటర్లు పెట్టేదీ లేదు
- 8 ఏండ్లుగా సతాయిస్తు ప్రధాని మోడీ
- తెలంగాణకు ఒక్క మంచిపని కూడా చేయలేదు
- మార్చి నుంచి దళితబంధు అమలు చేస్తాం
- జనగామకు మెడికల్ కాలేజీ..
- ఘనపూర్, పాలకుర్తిలకు డిగ్రీ కాలేజీలు
- జనగామ సభలో జాతీయ రాజకీయాల ప్రస్తావన
- మోడీ తీరుపై విరుచుకుపడ్డ కేసీఆర్

జనగామ,ఫిబ్రవరి11: జాతీయరాజకీయాలపై సిఎం కెసిఆర్ స్పష్టత ఇచ్చారు. ఇక కేంద్రంతో అమీతుమీకి సిద్దం అని ప్రకటించారు. ఢిల్లీకోటలు బద్దలు కొట్టడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. రాష్ట్రాలతో ఆడుకుంటూ..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని లండన్‌కు సేఫ్‌గా చేర్చిన ఘనుడు మోడీ అంటూ విమర్శలు గుప్పించారు. మోడీని పారదోలితే తప్ప దేశం బాగుపడదన్ననారు. పేదలకు మోడీ చేసిందేమీ లేదని ఘాటుగానే విమర్శలు గుప్పించారు. బిజెపిని ఉఫ్ అంటూ ఊదేస్తామన్నారు. తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై ముఖ్యమంత్రి కేసీఆర్ యుద్ధం ప్రకటించారు. ఢిల్లీ కోటలు బద్దలు

- మిగతా 2లో

## ఆప్ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్

గృహాలకు నిరంతర విద్యుత్ సరఫరా

బడ్జెట్‌లో నాలుగో వంతు విద్యకు కేటాయిస్తాం

ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అరవింద్ కేజ్రీవాల్

5లో

## హిజాబ్ వివాదంపై అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

### దీనిని జాతీయస్థాయి సమస్యగా చూడొద్దని హితవు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11 : హిజాబ్ వివాదంపై మైనార్టీ విద్యార్థిని దాఖలు చేసిన పిటీషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. విద్యాసంస్థల్లో ధార్మిక వస్త్రాలు ధరించవద్దన్న కర్నాటక హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌ను తిరస్కరించింది. సరైన సమయంలో ఈ అంశంపై విచారణ జరుపుతామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయాన్ని పెద్దది చేసి జాతీయస్థాయి సమస్యగా చూడవద్దని సీజేఐ ఎన్వీ రమణ లాయర్లకు సూచించారు. ఏం జరుగుతుందో తాము గమనిస్తున్నామని ఇలాంటి అంశాలను జాతీయస్థాయిలో చర్చకు తీసుకురావడం సబబేనా అని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే హిజాబ్ వివాదంపై కేసు విచారణను కర్నాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని

- మిగతా 2లో


## ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక

మంచిర్యాల,ఫిబ్రవరి11: జిల్లాలోని భీమారం, జైపూర్, సీసీసీ నస్పూర్ పీఎస్‌లు రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా నిలిచాయి. 2021 ఏడాదికిగాను ఈ అవార్డును దక్కించుకున్నాయి. పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు, కచ్చితమైన విశ్లేషణ, నేరాల నివారణ, సమర్థవంతమైన

- మిగతా 5లో

## మే 11 నుంచి టెన్త్ పరీక్షలు

షెడ్యూలు విడుదల చేసిన విద్యాశాఖ



హైదరాబాద్,ఫిబ్రవరి11: తెలంగాణ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ప్రభుత్వ విద్యాశాఖ వివరాలు వెల్లడించింది. రెగ్యులర్ ఎస్ఎస్సీ, ఓపెన్ ఎస్ఎస్సీ, ఒకేషనల్ రెగ్యులర్, ప్రైవేటు ఎస్ఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ ఎస్ఎస్సీ బోర్డు విడుదల చేసింది. రెగ్యులర్ విద్యార్థులకు మే 11 నుంచి మే 17 వరకు పరీక్షలు జరగనున్నాయి. మే 18న ఓపెన్ ఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2(సంస్కృతం, అరబిక్), మే 20న ఎస్ఎస్సీ ఒకేషనల్ కోర్స్(థియరీ) పరీక్షలు జరగనున్నాయి.

## పాలిటెక్నిక్ ప్రశ్నాపత్రం లీక్

- గుర్తించిన అధికారులు
- పాలిటెక్నిక్ పరీక్షలు వాయిదా
- ఈ నెల 15,16 తేదీల్లో నిర్వహణ




హైదరాబాద్,ఫిబ్రవరి11 : పాలిటెక్నిక్ ఫైనలియర్ ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కలకలం రేపుతోంది. ఈనెల 8 నుంచి పాలిటెక్నిక్ పరీక్షలు జరుగుతున్నాయి. కాగా ప్రశ్నాపత్రాలు లీకైనట్లు బోర్డు గుర్తించింది. ప్రశ్నాపత్రాల లీక్‌ను గుర్తించిన కాలేజీ ప్రిన్సిపల్స్ ఈ విషయంపై బోర్డుకు సమాచారమి చ్చారు. బాటసింగారం స్వాతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి పేపర్ లీక్ అయిందని, పేపర్‌ను వాట్సాప్ ద్వారా విద్యార్థులకు పంపించినట్లు గుర్తించారు. ప్రశ్నాపత్రాల

- మిగతా 5లో

## డిజిటల్ కరెన్సీతో మరింత సమర్థవంతమైన చవకైన నగదు నిర్వహణ

### క్రిప్టో కరెన్సీ లావాదేవీలనుంచి వచ్చే లాభాలపై పన్ను

- సార్వభౌమాధికార హక్కు ఉందన్న నిర్మలాసీతారామన్
- నిషేధంపై నిపుణులతో సంప్రదించాక నిర్ణయం
- రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానం
- ముగిసిన తొలిదశ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- మార్చి 14కు వాయిదా పడ్డ ఉభయసభలు




న్యూఢిల్లీ,ఫిబ్రవరి11: క్రిప్టో కరెన్సీ లావాదేవీలనుంచి వచ్చే లాభాలపై పన్ను విధించే హక్కు ప్రభుత్వానికి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. అయితే వాటిని నిషేధించాలా.. వద్దా అన్నదానిపై ఇప్పుడే నిర్ణయం తీసుకోలేమని చెప్పారు. నిపుణుల సంప్రదింపుల తర్వాతే దేశంలో క్రిప్టో కరెన్సీని నిషేదించాలా.. వద్దా? అనే దానిపై

- మిగతా 5లో

## మరోమారు తెరపైకి డ్రగ్స్ కేసు

రికార్డు సమర్పించాలని ఈడీ ఆదేశాలు



హైదరాబాద్,ఫిబ్రవరి11: టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన రికార్డులు సమర్పించాల్సిందిగా తెలంగాణ ఎక్సైజ్ శాఖకు ఈడీ లేఖ రాసింది. డిజిటల్ రికార్డులు, కాల్ డేటా, సాక్షులు, నిందితుల వాంగ్మూలానికి సంబంధించిన వివరాలు అందజేయా లని లేఖలో

- మిగతా 2లో

## ఆర్టీసీ బస్టాండ్లతో క్యాబ్‌ల అనుసంధానం



హైదరాబాద్,ఫిబ్రవరి11: ఆర్టీసీ బస్సుల అలైటింగ్ పాయింట్ల వద్ద ప్రయివేటు క్యాబ్ లను అనుసంధానించే పక్రియను వేగవంతం చేస్తున్నామని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి సజ్జనార్ అన్నారు. ఆర్టీసీ ఛార్జీలు పెంపు నిర్ణయం ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉందని, త్వరలో నిర్ణయం

- మిగతా 5లో

## ప్రజానాడి



# కేంద్రంతో యుద్ధానికి సిద్ధమే

మొదటిపేజీ తరువాయి..



కొడతామని హెచ్చరించారు. నీ ఉడుత బెదిరింపులకు భయపడేది లేదన్నారు. తామే కేంద్రంలోకి వస్తామని నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజలతో పెట్టుకుంటే ఢిల్లీ కోటలు బద్దలు కొడుతాం.. నరేంద్ర మోదీ జాగ్రత్త అని కేసీఆర్ హెచ్చరించారు. మాది త్యాగాలుచేసి.. నిలబడ్డ గడ్డ అని హెచ్చరించారు. జనగామ యశ్వంత్‌పూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తామని.. దేశం గురించి కూడా కొట్లాడాల్సిన అసవరం వస్తే వెనక్కి పోయేది లేదన్నారు. జాతీయ రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహించాల్సిన అసవరం ఏర్పడిందన్న కెసిఆర్.. తెలంగాణ ప్రజలు కోరితే ఢిల్లీ కోటలు బద్దలు కొడతామని..ఢిల్లీకి పొమ్మంటారా అంటూ ప్రశ్నించారు. టిఆర్ఎస్ పోరాటాలు చేసిన పార్టీ...ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన పార్టీ అన్నారు. సిద్దిపేట ప్రజలు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే తెలంగాణను సాధించాం. మీరు కూడా దీవెనలు ఇస్తే ఢిల్లీ కోటలను బద్ధలు కొడుతాం. జాగ్రత్త నరేంద్ర మోదీ.. ఇది తెలంగాణ పులిబిడ్డ. మీ ఉడుత ఊపులకు, పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు. జనగామ టౌన్‌లో టీఆర్ఎస్ కార్యకర్తలను బీజేపీ వాళ్లు కొట్టారు. బీజేపీ వాళ్లను మేం టచ్ చేయం.. మమ్మల్ని ముట్టుకుంటే నాశనం చేస్తాం. మేం ఊదితే మీరు అడ్రస్ లేకుండా పోతారు. రాష్ట్ర సాధన కోసం ఎంతో పోరాటం చేశాం. మీ జాగ్రత్తలా మీరు ఉండండి. మా జాగ్రత్తలా మేం ఉంటాం అని కేసీఆర్ సూచించారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వరు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వరు. మెడికల్ కాలేజీ ఇవ్వరు. నువ్వు ఇవ్వకున్నా మంచిదే. ఈ దేశం నుంచి నిన్ను తరిమేసి.. ఇచ్చేటోన్ని తీసుకొచ్చుకుంటాం. ప్రజల శక్తితోనే తెలంగాణను సాధించుకున్నాం. అద్భుతమైన పంటలను పండించుకున్నాం. దేశంలో అన్ని రాష్ట్రాలు కంటే ముందు వరుసలో ఉన్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని సీఎం కేసీఆర్ తెలిపారు. కేంద్రం ఏం ఇవ్వకున్నా ఉన్నవాటితో సరిపెట్టుకున్నామని ఆయన అన్నారు. 8 ఏళ్లుగా కేంద్రం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా ఎదిగామన్న సీఎం కేసీఆర్.. దేశంలో అనేక రాష్ట్రాల కంటే తెలంగాణ ముందుందని చెప్పారు. కాజీపేట రైల్వే ఫ్యాక్టరీ, రైల్వే జోన్, రాష్ట్ర ప్రాజెక్టులకు జాతీయ హోదాను ఇవ్వలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కేంద్రం సమస్యలు సృష్టించేందుకు చూస్తోందని సీఎం కేసీఆర్ తెలిపారు. మోటర్ల కాడ మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రాణం పోయినా మీట్లరు పెట్టేది లేదన్నారు. టీఆర్ఎస్ పోరాటం చేసిన పార్టీ అని.. యుద్ధం చేసి గెలిచిన పార్టీ అని పేర్కొన్న ఆయన.. కేంద్రానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తామని తెలంగాణ పులిబిడ్డగా అవసరమైతే ఢిల్లీ కోటను బద్దలు కొట్టేందుకు కూడా సిద్ధమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అలాగే జనగామ జిల్లాకు వరాలు కురిపించారు. జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. స్టేషన్ ఘనపురం, పాలకుర్తిలలో డిగ్రీ కాలేజీలు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కేంద్రం సమస్యలు సృష్టించేందుకు చూస్తోందని సీఎం కేసీఆర్ తెలిపారు. గోదావరి నీళ్లతో జనగామ పాదాలు కడిగేందుకు సిద్ధమని, విద్యుత్ సంస్కరణల పేరుతో మోదీ పంచాయితీ పెడుతున్నారని బహిరంగసభలో సీఎం కేసీఆర్ అన్నారు.

విద్యుత్ సంస్కరణల పేరుతో మోదీ పంచాయితీ పెడుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. పోలాల దగ్గర మీటర్లు పెట్టాలంటున్నారని, ప్రాణం పోయిన కరెంట్ మీటర్లు పెట్టనివ్వమని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. మోదీ రైతుల వెంట, పేదల వెంటపడ్డారని, చంద్రబాబు కూడా మీటర్లు పెట్టాలని చూశాడని సీఎం కేసీఆర్ విమర్శించారు. ఏ రాష్ట్రం పాలసీ ఆ రాష్ట్రానికి ఉండాలని కేంద్రాన్ని పలుమార్లు కోరాను. 30 -40 ఏండ్లు కరెంట్ లేక బాధపడ్డాం. 30 లక్షల బోర్లు వేశాం. దాన్ని అధిగమించాలని చెప్పి చెరువులను బాగు చేసుకున్నాం. చెక్ డ్యామ్‌లను నిర్మించుకుంటున్నాం. భూగర్భజలాలు పెరిగాయి. పెట్టుబడి సాయం చేస్తున్నాం. వలసలు పోయినోళ్లు మళ్లీ తిరిగి వస్తున్నారు. నరేంద్ర మోదీతో రెండేండ్ల నుంచి పంచాయితీ నడుస్తోంది. కరెంట్ సంస్కరణ పేరిట మోదీ మోసం చేస్తున్నారు. ప్రతి మోటార్‌కు మీటర్ పెట్టాలని అంటే.. నన్ను చంపినా పెట్టనని చెప్పాను. ఎందుకంటే రైతు పంట పండిస్తే రైతే బతకడు కదా? ఇప్పుడు డిజీల్ రేట్లు పెరిగాయి. దాంతో రైతులకు ట్రాక్టర్లతో దున్నడం భారమైంది. ఆదాయం రెట్టింపు చేయడం ఏమో కానీ.. రైతుల పెట్టుబడి రెట్టింపు చేసిండు మోదీ. మీరు పండించే ధాన్యం కొనం. కరెంట్ మీటర్ పెట్టాలి. లేదంటే దాడులు చేస్తాం అని కేంద్రం అంటోంది. ఇదేనా దందా.. దీని కోసమేనా తెలంగాణ తెచ్చుకున్నది. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ తెచ్చుకున్నాం. ఇప్పుడిప్పుడే దారిన పడుతున్నాం. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్నాం.. అండగా నిలుస్తున్నాం. గ్రామీణ వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం. నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులు, పేదల వెంబడి పడ్డాడు. లక్షల కోట్లు కుంభకోణాలు చేసి, బ్యాంకులను మోసగించిన వారికి టికెట్లు కొని లండన్‌కు పంపిస్తారు. వాల్లు అక్కడ పిక్‌నిక్ చేస్తున్నారు. మోదీ మా ప్రాణం పోయినా సరే కరెంట్ బావులకు మోటార్లు పెట్టం. నువ్వు ఏం చేసినా మంచిదే. తిరగబడుతాం. కొట్లాడుతాం. అవసరమైతే ఢిల్లీ దాకా వస్తాం. ఏం చేస్తావో చేసుకో. విద్యుత్ సంస్కరణలు అమలు చేయం. దీన్ని మీద తెలంగాణ మొత్తం అప్రమత్తం కావాలి అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. దళితబంధు కింద ఈ సంవత్సరం 40 వేల కుటుంబాలకు రూ.10 లక్షలు అందజేయనున్నామని.. సంవత్సరానికి రెండు మూడు లక్షల కుటుంబాలకు రైతు బంధును అందజేస్తామని వాళ్లను ఆర్థికంగా పైకి తీసుకువస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఉద్యమం జరిగేటప్పుడే తాను తెలంగాణ వస్తే బాగుపడతామని.. ధనిక రాష్ట్రం అవుతుందని చెప్పా అని గుర్తు చేశారు.

# హిజాబ్ వివాదంపై అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు గురువారం తోసిపుచ్చింది. ఈ కేసును తొమ్మిది మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కోరారు. అయితే ఈ అంశంపై హైకోర్టు విచారణ జరుపుతున్నందున ఈ దశలో జోక్యం చేసుకోవడం సరికాదని సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. కర్నాటక హైకోర్టు కోరితే పరిశీలిస్తామని స్పష్టం చేసింది.

## హామీలు అమలు చేయలేకపోతున్న మోదీ

### ప్రజలను తప్పదోవ పట్టించేందుకే విభజన అంశం

### మండిపడ్డ మాజీమంత్రి షబ్బీర్ అలీ

కామారెడ్డి,ఫిబ్రవరి11: తెలంగాణలో పార్టీ కూలిపోతుందని తెలిసి కూడా ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించిన సోనియా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించిందన్నారు. తెలంగారన ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారని అన్నారు.



అయితే ప్రధాని కాంగ్రెస్ త్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడడం దారుణమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, యువకుల ఆత్మబలిదానాలను అడ్డుకోవ డానికే పార్టీ నష్టం కలిగిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. కాని నేడు ప్రధానమంత్రి తెలంగాణ ఇవ్వడం తప్పైందనే రీతిలో రాజ్యసభలో మాట్లాడడం యావత్ తెలంగాణ ప్రజలను అవమాన పర్చినట్లే నని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక.. అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ప్రధాని వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర విభజన అమరుల పోరాట ఫలితంగానే పార్లమెంట్‌లో అన్ని పార్టీల ఆమోదం తీసుకుని సోనియా ముందుకు వెళ్లారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన బిల్లు పాసైన రోజు సుష్మాఅస్వరాజ్ కూడా ఉన్నారని అన్నారు. పార్లమెంట్‌లో అన్ని పార్టీల వారు మైకుల్లో మాట్లాడిన తర్వాతనే తెలంగాణ బిల్లులు ప్రవేశ పెడుతున్నారని మైకుల్లోనే చెప్పారని, ఎలాంటి మైకులు బంద్ లేవని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ విభజనపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితమన్నారు.

## మరోమారు తెరపైకి డ్రగ్స్ కేసు

మొదటిపేజీ తరువాయి..

ఈడీ అధికారులు కోరారు. ఈడీ అధికారులు అడిగిన పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. కొందరు సినీ ప్రముఖులు డ్రగ్స్ తీసుకున్నారని, డ్రగ్‌పెడ్లర్ కెల్విన్‌తో వాటి లావాదేవీలు నిర్వహించారన్న అభియోగాల నేపథ్యంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు ఇప్పటికే పలువురిని పిలిచి విచారించిన సంగతి తెలిసిందే. ఎక్సైజ్ శాఖ దీనికి సంబంధించి మొత్తం 12 కేసులను నమోదు చేయగా.. ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ వాటి అభియోగ పత్రాలనూ సమర్పించి, ఈ కేసుల్లో సినీ ప్రముఖులకు సంబంధాలు లేవని తేల్చింది. ఈడీ కేసు మాత్రం ఇంకా దర్యాప్తు దశలోనే ఉంది. అయితే, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తు సందర్భంగా సేకరించిన డిజిటల్ రికార్డులను ఇప్పటివరకు తమకు సమర్పించలేదని ఈడీ కొద్దిరోజుల క్రితం న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థలకు అప్పగించాలని ఎంపీ రేవంత్‌రెడ్డి గతంలో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం విచారణ క్రమంలో డిజిటల్ రికార్డుల అంశం తెరపైకి వచ్చింది. తాము దర్యాప్తు చేస్తామంటూ ఈడీ ఇదివరకే కేసులో ఇంప్లీడ్ అయింది. ఈ క్రమంలో దర్యాప్తు వివరాల్ని ఈడీకి అప్పగించాలని న్యాయస్థానం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆదేశించింది. ఎఫ్ఐఆర్‌లు, అభియోగపత్రాలను మాత్రమే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తమకు అప్పగించిందని, డిజిటల్ రికార్డుల్ని ఇవ్వలేదంటూ ఈడీ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. కేసుల్లో మనీలాండరింగ్ జరిగిందా? లేదా? అన్న అంశాన్ని తేల్చేందుకు ఆ రికార్డులు తప్పనిసరి అని తెలిపింది. దీంతో వాటిని ఈడీకి అప్పగించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖకు ఈడీ లేఖ రాసింది.

# తెలంగాణ సమగ్రాభివృద్ధికి చిరునామా

## తెలంగాణ సమగ్రాభివృద్ధికి చిరునామా

- ఏడేళ్లలో అన్ని రంగాల్లో పురోగతి
- నీరు, కరెంట్ సమస్యలకు ఆస్కారం లేదు
- మంచిరోడ్ల నిర్మాణంతో గ్రామాలకు రవాణా
- శాంతిభద్రతలకు అసలు సమస్యేలేదు
- సమగ్రాభివృద్ధితో భూముల ధరలకు రెక్కలు
- మూడెకరాలు ఉన్న రైతు కోటీశ్వరుడే
- జనగామలో కూడా పెరిగిన భూముల ధరలు
- హైదరాబాద్‌లో విల్లాలు కొనేందుకు ఇతప్రాంతాలవారి ఆసక్తి
- జనగామ కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్
- సమీకృత కార్యాలయాన్ని ప్రారంభించిన సిఎం కేసీఆర్



జనగామ,ఫిబ్రవరి11: తెలంగాణ సర్వతో ముఖాభివృద్దికి కేంద్రంగా నిలిచిందని...అన్ని రంగాల్లో గణనీయమైన ప్రగతి మన కళ్లముందు ఉందని సిఎం కెసిఆర్ అన్నారు. కరెంట్, నీళ్లు,రోడ్లు అద్భుతంగా ఉన్నాయని, శాంతిభద్రతల సమస్య అస్సలు లేదన్నారు. అన్నిరంగాల్లో తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధిస్తోందన్నారు. ఈ క్రమంలో ఇతరప్రాంతాల ప్రజలు హైదరాబాద్‌లో ఓ విల్లా కొనుక్కోవాలని చూస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో 25 కోట్లకు ఒక విల్లా అమ్ముతున్నారు. ఢిల్లీ ముంబై నుంచి వచ్చి హైదరాబాద్‌లో కొంటున్నారు. నీటి వసతి పెరగడంతో భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, మూడెకరాల భూమి ఉన్న రైతు ఇవాళ కోటీశ్వరుడని అన్నారు. ఇదంతా మనం చేసుకున్న అభివృద్ధి కారణంగానే అని అన్నారు. ఒకప్పుడు జనగామ పరిస్థితి చూస్తే కన్నీళ్లు వచ్చేవని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేస్తూ... ఇప్పుడు జనగామలో అలాంటి పరిస్థితి లేదని సీఎం స్పష్టం చేశారు. జనగామ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. జనగామ జిల్లా కలెక్టరేట్ అందుబాటులోకి వచ్చింది. జనగామలో కొత్తగా నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. అంతకుముందు జనగామ చేరుకున్న సిఎం కెసిఆర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ శిలాఫలకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందిచేందుకు గాను కలెక్టరేట్ భవనాన్ని అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా నిర్మించారు. రూ. 32 కోట్ల వ్యయంతో 25 ఎకరాల్లో మూడంతస్తుల్లో.. 34 శాఖలు కొలువుతీరేలా సమీకృత భవనాన్ని నిర్మించారు. జిల్లా కలెక్టరేట్ ప్రారంభో త్సవ కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం యశ్వంతాపూర్ వద్ద నిర్మించిన టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

కొత్త కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. ఇప్పుడుతెలంగాణలో కొనసాగుతున్న అభివృద్ధి ఇంకా వేగంగా ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. ఏడు సంవత్సరాల క్రితం ఎక్కడో ఉన్నాం. ఇవాళ అభివృద్ధిలో ఎక్కడికో చేరుకున్నాం. చాలా రకాల వాదోపవాదాలు జరిగాయి. సమైక్యవాదులతో కలిసి చాలా రకాల అపోహాలు, అనుమానాలు సృష్టించారు. మొండి పట్టుదలతో, మీ దీవెనలతో ముందుకు వెళ్లి తెలంగాణ సాధించుకున్నాం. ఇప్పుడు తెలంగాణ అద్భుతంగా తయారైందని సీఎం పేర్కొన్నారు. జనగామ మీదుగా వెళ్లినప్పుడు తాను, జయశంకర్ సార్ చాలా బాధపడేవాళ్లం. చాలా దుర్భరమైన పరిస్థితులు ఉండేవి. సిద్దిపేట నుంచి ఈ మార్గం గుండా వరంగల్‌కు వెళ్తున్నాను. బచ్చన్నపేట మండల కేంద్రంలో మాట్లాడాలంటే ఆగాను. కేసీఆర్ మీటింగ్‌కు చాలా మంది వృద్ధులు వచ్చారు. 8 సంవత్సరాల నుంచి కరువు ఉంది. మంచినీళ్లు కూడా లేవు. నాలుగైదు కిలోమీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకోవాలి. యువకులు వలస పోయిండ్రు అని చెప్తే ఏడుపొచ్చింది. కానీ ఇవాళ రాష్ట్రం సాధించుకున్నాక. పట్టుబట్టి ప్రణాళికబద్ధంగా, పూర్తి అవినీతిరహితంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇప్పుడు దేవాదులతో అసలు నీటి సమస్య అన్నది లేకుండా చేసుకున్నా మని అన్నారు. దేవాదుల నీళ్లు తీసుకొచ్చే క్రమంలో రాజయ్య, ముత్తిరెడ్డి గొడవ పెట్టుకున్నారు. కానీ పట్టుబట్టి, జట్టుకట్టి అద్భుతంగా దేవాదుల పూర్తి చేసుకుని నీళ్లు తెచ్చుకున్నాం. ప్రజల అవసరాలను తీర్చడానికి నాతో యుద్ధం చేసి పనులు చేయించుకున్నారు. అందుకు అనుగుణంగా ఫలితాలు వచ్చాయి.. వస్తున్నాయి. జనగామలో ఇవాళ పంటలు అద్భుతంగా పండుతున్నాయి. జులై చివరినాటి వరకు కూడా వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. కరువు నుంచి బయటపడ్డామన్నారు.

ఇదే క్రమంలో జనగామ లో భూముల విలువలు పెరిగాయి. ఏడేండ్ల కింద రూ. రెండు లక్షల విలువున్న ఎకర భూమి.. ఇప్పుడు రూ. రెండు, మూడు కోట్లకు చేరింది. మారుమూల ప్రాంతాల్లో కూడా ఎకర పొలం రూ. 25 లక్షలకు తక్కువ పోతలేదు. ఇదంతా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం జరుగుఉతున్న అభివృద్ధి వల్ల మాత్రమే సాధ్యమైంది. అధికారులు కూడా రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారు. సీఎస్, అధికారులు, ప్రజాప్రతినిధు లకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. ఉద్యోగులు చిన్న చిన్న సమస్యలకు బెంబేలెత్తిపోవద్దు. ఉద్యమ సమయంలో ఉద్యోగులకు అండగా నిలిచి.. ఇప్పుడు వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. మన ఉద్యోగులు ఆర్థికంగా నిలబడుతున్నారు. వరంగల్ జిల్లాకు కానీ, తెలంగాణకు కానీ కరువు రాదు. ఆ సమస్య లేనే లేదు. కరెంట్ సమస్య ఉండనే ఉండదు. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకుం టున్నాం. తెలంగాణ వచ్చింది.. బాగుపడుతుంది.. ఇంకా ఇంకా బాగుపడుతది అని స్పష్టం చేశారు. అనేక రంగాల్లో అభివృద్ధి ఉంది. ఈ కలెక్టరేట్ మాదిరి ఏ రాష్ట్రంలో కూడా సెక్రటేరియట్ లేదు. జనగామలో ఇంత వైభవంగా కలెక్టరేట్‌ను ప్రారంభించుకుంటామని ఏనాడూ కూడ కలలు కనలేదు. యాదగిరిగుట్ట వద్ద భూములకు రేట్లు అమాంతం పెరిగిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన ప్రగతి ఉంది. గ్రామీణాభివృద్ధిలో టాప్ టెన్‌లో ఏడు గ్రామాలు తెలంగాణలో ఉన్నాయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి, అధికారులను అభినందిస్తున్నాను. అందరికీ సెల్యూట్ చేస్తున్నాను అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అవినీతి రహిత రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందుతున్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగు, తాగు జలాలు అందుతున్నాయన్నారు. కరువు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. జనగామతో పాటు, భూపాలపల్లి,హన్మకొండ, వరంగల్ జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరతలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యోగులకు ఇంకా జీతాలు పెరుగుతాయన్నారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వేర్వేరు కాదని, విద్యుత్ శాఖ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారన్నారు. దేశంలో 10 గ్రామాలకు అవార్డులు వస్తే.. అందులో ఏడు తెలంగాణవేనన్నారు. జోనల్ వ్యవస్థ ద్వారా అందరికి న్యాయం జరుగుతుందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాగా అంతకుముందు సీఎం కేసీఆర్ జనగామకు రాగానే అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జనగామ కలెక్టరేట్ భవన సముదాయాన్ని సీఎం కేసీఆర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ మేరకు కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సీఎం కేసీఆర్ కొబ్బరికాయ కొట్టించారు. తలసరి ఆదాయం త్వరలో రూ.2.70లక్షలకు పెరగబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదవరెడ్డి, రాజయ్య,సిఎస్ సోమేశ్ కుమార్,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా వుండండి

### మేడారం జాతరలో జాగ్రత్తలే ముఖ్యం

### ప్రజలకు లోటుపాట్లు రాకుండా చూసుకోవాలి

### అధికారులతో సమీక్షించిన సీఎస్, డీజీపీలు

### సిద్ధంగా ఉన్నామన్న ములుగు ఎస్పీ సంగ్రామ్

హైదరాబాద్,ఫిబ్రవరి11: దేశంలోనే అతిపెద్ద గిరిజన వేడుక మేడారం జాతర అని సీఎస్ సోమేశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు మేడారం జాతర కొనసాగనుందని తెలిపారు. ఈసారి కోటి మందికి పైగా భక్తులు హాజరవుతారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. మేడారం జాతర ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో దేవాదాయ, వైద్యారోగ్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బీ, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతరలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు స్నానాల కోసం జంపన్న వాగులోకి నీటిని విడుదల చేస్తామన్నారు. భక్తుల కోసం 3,850 ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని తెలిపారు. బస్సుల్లో 21 లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. మేడారంలో ప్రధాన ఆస్పత్రితో పాటు 35 వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. మేడారం పరిసరాల్లో 327 చోట్ల 6,700 టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయని సీఎస్ సోమేశ్ కుమార్ వెల్లడించారు. మేడారం జాతరకు 9వేల మంది పోలీసులతో బందోబస్తు కల్పిస్తున్నామని డీజీపీ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. జాతరలో తప్పిపోయిన పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. భద్రతా పర్యవేక్షణకు ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు.

ఇదిలావుంటే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందని ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ అన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గిరిజన జాతరకు సుమారు కోటి నుంచి కోటి 25 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పారు. జాతరకు తరలి వచ్చే భక్తుల వాహనాలు, నాలుగు వేల ఆర్టీసీ బస్సులు పార్కింగ్ చేయడానికి పార్కింగ్ స్థలాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జాతర సందర్భంగా సుమారు 10 వేల మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ చేస్తామన్నారు.



382 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాలు, 20 డిస్ప్లే ప్యానెళ్లను ఏర్పాటుచేశామని, వాటిని కమాండ్ కంట్రోల్‌కి అనుసంధానించామని తెలిపారు. తద్వారా ట్రాఫిక్, శాంతి భద్రతలను 24 గంటలు పర్యవేక్షిస్తామని అన్నారు. వాహనాలు నిలపడానికి మొత్తం 33 పార్కింగ్ స్థలాలు, 37 హోల్డింగ్ పాయింట్స్ సంసిద్ధంగా ఉన్నాయ న్నారు. 50 ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రజా సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేశామని, జాతర విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి మాస్క్, శానిటైజర్‌తో కూడిన కిట్ ఇస్తామని వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తులు కరోనా నిబంధనలు పాటించాలిని, తప్పనిసరిగా మాస్కులు, శానిటైజర్ వెంట తెచ్చుకోవాలని సూచించారు.



## సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలి

**జన్నారం ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జన్నారం మండలం తిమ్మాపూర్‌లో అంగన్వాడీ కేంద్రాల్లోకి వచ్చే చిన్నారులకు నాణ్యమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ అన్నారు. శుక్రవారం ఆయన గ్రామంలోని 1వ, అంగన్వాడీ కేంద్రాన్నీ సందర్శించారు. వంటలను పరిశీలించి చిన్నారులతో కలసి భోజనం చేశారు. ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న బాలామృతం, పాలు, గ్రుడ్లు. ఇతరత్రా ఆహార పదార్థాలను చిన్నారులకు సకాలంలో అందించాలని సంబంధిత టీచర్ కు తెలిపారు.

## హాస్టల్ సమస్యలపై ఆర్డీవోకు ఏబివిపి వినతి

**కోరుట్ల టౌన్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** పట్టణంలోని పలు హాస్టల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబివిపి అధవర్యంలో ఆర్డీవో వినోద్ కుమార్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ్ కన్వీనర్ నైతం మహేష్ మాట్లాడుతూ.... పట్టణంలో ఉన్న హాస్టల్



సమస్యలు వెంటనే అధికారులు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రపాక సాయి, నగర కార్యదర్శి చిప్ప మహంత్, పవన్, సంజీవ్, సునిల్, మహాదేవ్, దినేశ్, తారున్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రాజ్యాంగం లిఖించాలన్న ముఖ్యమంత్రిపై గుర్రుమన్న హుజురాబాద్ న్యాయవాదులు

**హుజూరాబాద్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ సాధ్యమైంది అనే విషయాన్ని




ముఖ్యమంత్రి కే సి ఆర్ గుర్తుంచుకోవాలని హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం హెచ్చరించింది. అంతే గాని అంబేద్కర్ గారి గురించి గానీ, అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం గురించి గానీ నీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే యావత్ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదులు అందరూ ఏకమై ఎంతవరకైనా పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పునర్ లికించడం అనే మాటను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో హుజూరాబాద్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నల్ల భూమిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు ముక్కెర రాజమౌళి, కొప్పుల విజయ్ కుమార్, దొంత భద్రయ్య, కంకణాలు అమరేందర్, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



మేడారం సమ్మక్క సారలమ్మలను శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు తీర్చుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ మరియు జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ హరిచరన్ రావు లు. వెంట కౌన్సలర్ ఒద్ది శ్రీలత రాంమోహన్, నాయకులు విద్యాసాగర్, ఆదిరెడ్డి, సర్పంచ్ సంపత్ లున్నారు.



మెట్‌పల్లి పట్టణానికి నూతనంగా బదిలీ పై వచ్చిన తహశీల్దార్ నడిమెట్ల సత్యనారాయణను, వారి చిన్ననాటి మిత్రులు ఇబ్రహీంపట్నం మండల గౌడ సంఘం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, బొకే, శాలువ లతో ఘనంగా సన్మానించారు.



తరిగొప్పుల మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు తరలి వెళుతున్న ప్రజలు

# డబల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**రాయికల్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** రాయికల్ మండల ధావన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన 20 డబల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ జి. రవి ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పేద ప్రజల పక్షాన నిలబడి వారికి అవసరమైన అన్ని వసతుల కల్పన కు కృషి చేస్తున్నారని, ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అనే నానుడిని ముఖ్యమంత్రి నిజం చేశారని పెళ్లికి 1 లక్ష రూపాయలు అందిస్తూ పేదలకు డబల్ బెడ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. బీద బడుగు బలహీనర్గాలకు చెందిన ప్రజలు గౌరవంతో జీవించాలనే డబల్ బెడ్ రూం ఇండ్లను నిర్మిస్తున్నారని, కరోనా కారణంగా కొంత ఆలస్యం అయిందని అయినా కోటి రూపాయలతో 20 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ధావన్ పల్లి గ్రామంలో పేదలకు అందిస్తున్నామని ఇదొక మంచి రోజని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజల పక్షాన ధన్యవాదాలు అని అన్నారు. రాష్ట్రంలో రైతులకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇప్పటి వరకు 10 లక్షల మందికి కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లబ్ది పొందారని, రైతు బందు ద్వారా 50వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని గతంలో ఈ పరిస్తితి ఉందా అని ప్రజలు గమనించాలని కోరారు. నియోజకవర్గంలో 600 మంది రైతులు మరణిస్తే వారికి ఒక్కొకరికి 5 లక్షల రూపాయల చొప్పున 30 కోట్లు అందించామని రైతు కుటుంబాలు రోడ్డున పడకుండా ముఖ్యమంత్రి ఆర్థికంగా అండగా నిలబడ్డారు అని అన్నారు.



ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, టాంకర్, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, కంపోస్ట్ షెడ్డు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే పల్లెల అభివృద్ధికి పాటు పడుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, సర్పంచ్ భూక్యా యమున రవీందర్, ఎంపీటీసీ పద్మ, మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, ఏఎంసి చైర్మెన్ గన్నే రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బిక్కు నాయక్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మండల పార్టీ కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరి వేణు, కో ఆప్షన్ సభ్యుడు ముకీద్, జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు నాగరాజు, సర్పంచులు నందు నాయక్, శ్రీనివాస్, రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు బిక్య నాయక్, మల్లయ్య, తిరుపతి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలిన టిఆర్ఎస్ నాయకులు

**చిగురుమామిడి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగాంలో శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నుండి దాదాపు 4వందల మంది కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారీ బహిరంగ సభకు వెళుతూ టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభిమానం పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. దాదాపు లక్ష మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్రంలో మొట్టమొదటి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం కెసిఆర్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, సర్పంచులు సన్నిల్ల వెంకటేష్, సుద్దాల ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి భవాని అరుణ్ పటేల్, జక్కుల రవీందర్, చెప్యల మమత శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు మెద



బోయిన తిరుపతి, మిట్టపల్లి మల్లేష్, పెసరి జమున రాజేశం, న్యాయ వాది బెజ్జంకి రాంబాబు, టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు బోయినీ మనోజ్ కుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ, నాయకులు చింతపూల అంజయ్య పటేల్, రాజిరెడ్డి, షరీఫ్, ముంజ వెంకన్న, పోతరవేణి శ్రీనివాస్, సిద్దెంకి రాయమల్లు, ఎనగందుల సంపత్, యాదగిరి పటేల్, పిల్లి రమేష్, రాచకొండ సంపత్, గుళ్ల ప్రసాద్, రాచకొండ సంపత్, చీకట్ల సదయ్య, కొమ్మెర భూపతి రెడ్డి తిరుపతి, అందే పరశురాములు, వెంకట వెంకట స్వామి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె. సిరాజ్, కాసం తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, తోడేటి శ్రీనివాస్, యాళ్ళ జనార్దన్ రెడ్డి, పిల్లి వేణు, బుర్ర తిరుపతి, కొమ్ము కొమురయ్య, సన్నీల మల్లేశం, తదితరులు తరలి వెళ్లారు.

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం

## ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుక్రవారం పర్యటించి, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవం చేశారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జిల్లాకు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుండి కార్యాలయ ప్రవేశం వరకు లంబాడీ, గుస్సాడీ, కోయ, వివిధ కళారూపాల కళాకారులు తమ కళను ప్రదర్శిస్తూ, ముఖ్యమంత్రికి స్వాగతం తెలుపారు. తదనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల ఆవరణంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, రోడ్లు,



భవనాలు, శాసనసభ వ్యవహారాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస రెడ్డి, బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, తక్కళ్ళపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, జెడ్పి చైర్మన్లు పాగాల సంపత్ రెడ్డి, డా. సుధీర్ కుమార్, గండ్ర జ్యోతి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జనగామ మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమున, 3వ వార్డ్ కౌన్సిలర్ డా. పగిడిపాటి సుధ, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి కేఎస్. శ్రీనివాస రాజు, ఇఎస్సీ ఐ. గణపతి రెడ్డి, వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్ జోషి, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ఏ. భాస్కర్ రావు, అబ్దుల్ హామీద్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా

# ముందస్తు అరెస్టులు, నిరసనలు

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం, టి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా జనగామలో ముందస్తు గా కాంగ్రెస్,బిజెపి, సిపిఎం, జెఎసి,టిడిపి, ఎం.ఆర్.పి.ఎస్, బి.ఎస్. పి నాయకుల అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లు తరలించారు. జనగామ జిల్లా కేంద్రంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిని హరీష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కు మెడికల్ కాలేజీ కావాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ పూలమాల వేసేందుకు వస్తున్న క్రమంలో15 మందిని అదుపులోకి తీసుకున్ని స్టేషన్ కు తరలించారు. జెఎసి నాయకులు మంగళంపల్లి రాజు, గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, కన్నారపు పరశురాములు, బోట్ల శ్రీనివాస్ కౌన్సిలర్ , రత్నం, యాసారపు కరుణాకర్ లను అరెస్ట్ చేశారు. జనగామ ప్రధాన చౌరస్తాలో ఆందోళన చేపడుతున్న ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు. బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ



మెంబర్ మీరు చింతకింది సంతోష్, నాయకులు రిత్విక్ సాయి, అభినయ్, మనోజ్, కార్తీక్, నితిన్, ఉమేష్, కార్తీక్, జాషువా, నరేష్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. జనగామకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇస్తానని మాట తప్పిన సీఎం కెసిఆర్ జనగామకు వస్తున్న సందర్భంగా తెలిపారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో తెలుగు యువత ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జనగామకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఇస్తానని శంకుస్థాపనకు కొబ్బరికాయ కొడతానని చెప్పి, మాట తప్పి ఎమ్మెల్యే మంత్రులతో అలా చెప్పలేదని చెప్పిస్తున్న సీఎం కెసిఆర్ జనగామకు వస్తున్న సందర్భంగా స్థానిక బస్ స్టాండ్ చౌరస్తాలో కొబ్బరికాయలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామీని హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురుగు సతీష్ గౌడ్, టిడిపి పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు నర్రా నవీన్. మరికొంత మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బిట్ల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, లింగాల ఘణపురం మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్, గిరిజన సంఘం నాయకులు అజ్మీరా సురేష్ ఉన్నారు.

# గంజాయి నిర్మూలించాలన్న సీఎం నిర్ణయం హర్షణీయం

## జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జిల్లా ప్రజా పరిషత్ కార్యలయంలో మాధకద్రవ్యాల నియంత్రణ పై శుక్రవారం జిల్లా ఎక్సైజ్ శాఖ మరియు ఎంపీడీఓ అధికారుల సమావేశంలో జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని యువతను మాదక ద్రవ్యాల బారి నుండి కాపాడటానికి ఇప్పుడిప్పుడే దేశవ్యాప్తంగా విస్తృతమవుతున్న గంజాయి తదితర నార్కోటిక్ డ్రగ్స్ వాడకాన్నీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుచూపుతో ఇప్పుడిప్పుడే మొదలవుతున్న తెలంగాణలోంచి కూడా సమూలంగా నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని యువతను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు యువతను కాపాడేవిదంగా ముఖ్యమంత్రి సూచించారు. జిల్లాలోని యువతను దృష్టిలో ఉంచుకొని మాదకద్రవ్యాల సమూలంగా నిర్మూలించడానికి సామాజిక బాధ్యతతో వినూత్నరీతిలో ఆలోచన చేయాలని, ప్రతి ఒక్కరి సహకారం తీసుకొని సామాజిక ఉద్యమంగా మలచిననాడే జిల్లాలో మాదకద్రవ్యాలను తరిమికొట్టాలని గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయనివిధంగా యువతను దృష్టిలో ఉంచుకొని అందరి




సహకారంతో గంజాయి తదితర నార్కోటిక్ డ్రగ్స్ వినియోగాన్ని పెకిలించాలని జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ జిల్లా ఎక్సైజ్ శాఖ,ఎంపిడిఓ ఆదికారులకు స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించవద్దని, ఈ విషయంలో ఏ పార్టీకి చెందిన వారైనా సరే, నేరస్తులను కాపాడేందుకు ప్రజాప్రతినిధుల సిఫారసులను నిర్ద్వందంగా తిరస్కరించాలని ఆధికారులకు జెడ్పీ ఛైర్పర్సన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నరేష్ రెడ్డి ఎక్సైజ్ శాఖ సిబ్బంది మరియు ఎంపీడీఓ ఆధికారులు పాల్గొన్నారు.

# దేశాన్ని గందరగోళంలోకి నెట్టిన మోడీ !

నాటి విభజన పక్రియ ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పుట్టించింది. ఇది ఎవరూ కాదనలేని నిజం. ఇప్పటికీ నష్టం చేస్తున్నదని.. ఎపి ప్రజలు వాపోతున్నదీ కూడా నిజమే. అయితే మోదీ రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలను తెలుగుప్రజలు ఎవరు కూడా ఆమోదించడం లేదు. ఎందుకంటే సానుభూతి కన్నా సమస్యల పరిష్కారం ముఖ్యమన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. విభజన తరవాత ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు మానసికంగా స్థిరపడి పోయారు. ఎవరికి వారు బతుకుతున్నారు. ఈ స్థితిలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేలా ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు పుండుమీద కారం చల్లినట్లుగా ఉన్నాయి. కేంద్రం విభజన హామీలను నెరవేర్చడం లేదన్న మంటలో ఉన్న ప్రజలకు ఈ వ్యాఖ్యలు మరింత మంటరేపాయి. తెలంగాణ లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు చూస్తే ప్రజలు ఎంతగగా కసిగా ఉన్నారో అర్థం చేసు కోవాలి. టిఆర్ఎస్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా మోడీ వ్యతిరేక ఆందోళనలు మిన్నంటాయి. మోడీ తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు మోడీపై విమర్శల దాడికి పూనుకున్నాయి. తిరుపతి పుణ్యక్షేత్రంలో మోదీ ఎన్నికల ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తానని ప్రమాణం చేసినా నెరవేర్చ లేదు. సరికాదా రకరకాల విన్యాసాలు చేశారు. కడప ఉక్కు సంగతి పక్కన పెడితే ఉన్న విశాఖ ఉక్కును తుక్కుగా అమ్మడానికి సిద్ధం అయ్యారు. ఇది నిజంగానే ప్రజలకు ఆగ్రహం తెప్పించే విషయం. ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టడం ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బకొట్టడమే. అమరావతి ఉద్యమం సాగుతున్న వేళ వారికి కనీస స్వాంతన చేకూర్చే ప్రయత్నం చేయలేదు. ఈ క్రమంలో మోదీవ్యాఖ్యలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపిని ఆత్మరక్షణలోకి నెట్టివేశాయి. ఆంధ్రప్రదేశ్‌తో పోల్చితే తెలంగాణలో టిఆర్ఎస్ ఎంతో దూకుడుగా వెంటనే నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణలో క్రమంగా బలపడుతున్న స్థితిలో రాష్ట్ర విభజనకు బీజేపీ వ్యతిరేకమన్న సందేశం..అదీ మోడీ ద్వారా రావడంతో ఇప్పుడు బిజెపి నేతలు తలలు పట్టుకుంటున్నారు. మోడీ వ్యాఖ్యలు ఓ రకంగా కెసిఆర్‌కు టిఆర్ఎస్‌కు బలాన్ని ఇచ్చాయనే చెప్పాలి. కాంగ్రెస్‌ను తిట్టాలనుకునే క్రమంలో ఆయన సొంతపార్టీ ప్రయోజనాలను పణంగా పెట్టారా అన్న భావన కలుగుతోంది. ఇకపోతే నోట్ల రద్దు, జిఎస్టీ, కరోనా తరవాత పేదలు, దనవంతుల మధ్య అంతర్యం బాగా పెరిగింది. రెండు ఇండియాలు అంటూ సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రజలు కూడా ఆలోచన చేస్తున్నారు. మోదీ ఆదానీ,అంబానీ లాంటి వారికి మాత్రమే అండగా ఉంటున్నారన్న భావన ప్రజల్లో బాగా బలపడిపోయింది. పేదలను నిరుపేదలుగా మార్చేస్తున్నారన్న విమర్శలకు మీడియా ద్వారా బాగా ప్రాచుర్యం వస్తోంది. పలు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టడం, వాటిని సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేయడం..నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లాంటి వారిని దేశం దాటించడం వంటి వాటిపైనా ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. ఇవన్నీ మోడీ నేతృత్వంలో జరిగినవే అన్న భవనా ఉంది. రాష్ట్ర విభజన పక్రియపై చేసిన విమర్శలు కాంగ్రెస్ పరువుతీయాలన్న లక్ష్యాన్ని నెరవేర్చడానికి బదులు, తన పార్టీకి రాజకీయంగా నష్టం చేకూర్చేలా చేసుకున్నారు. రాష్ట్ర విభజనను కాంగ్రెస్ ప్రజాస్వామికమార్గంలో చేయలేదన్న భావన ఉంటే.. సమస్యలను తాను ఈ విధంగా పరిష్కరించానని చెప్పుకునేందుకు మోడీకి, బిజెపికి కూడా ఏమీ లేదు. ఎందుకంటే ఎపికి ఒక్కటంటే ఒక్క ప్రయోజనం చేకూరలేదు. చర్చకు తావులేకుండా అహంకారంతో నాటి కాంగ్రెస్ వ్యవహరించిందని మోదీ వాదనగా ఉంది. అయితే అనేక బిల్లులను మోడీ కూడా అలాగే చేశారు. ఎన్టీరామారావు ప్రభుత్వాన్ని అస్థిరపరచడం, అంజయ్యను



అవమానించడం వంటి అంశాలను ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్‌ని దెబ్బతీయాలనుకోవడం కూడా సరికాదు. ఎందుకంటే ఈ తరం ప్రజలకు ఇప్పుడు ఆ విషయాలు గుర్తుండి ఉండవు. వారికి పెరుగుతన్న నిత్యావసర ధరలు, పెట్రలో ధరలు, గ్యాస్ ధరలు, ఇంటి నిర్మాణ ధరలు.. జిఎస్టీ వాతలు వంటివి మాత్రమే గుర్తుంటున్నాయి. ఈ క్రమంలో వాటిగురించి ప్రస్తావించకుండా ఉండేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారన్న భావన ప్రజల్లో ప్రబలుతోంది. మోదీ ప్రస్తుత వ్యాఖ్యలు దశాబ్దాల తెలంగాణ పోరాటాన్నే కాక, బిల్లు ఆమోదంలో కీలకపాత్ర పోషించిన సుష్మాను అవమానిస్తున్నాయని తెలంగాణ వాసులు మూకుమ్మడిగానే భావిస్తున్నారు. నిజానికి మోడీ వచ్చాక ఓ బృహత్తర భారతం ఆవిష్కృతం అవుతుందని అంతా భావించారు. ప్రధానంగా సామాన్యులు చాలా ఆశ పడ్డారు. కానీ జరిగింది అందుకు పూర్తి భిన్నంగా ఉంది. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం,కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడుతున్నా.. మోడీ ఏనాడూ దానిపై చర్చించలేదు. బిజెపి నేతలు కూడా ధైర్యంగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయింది. పార్టీలో అంతర్గతంగా చర్చజరగడం లేదు. అయినా ఈ దేశాన్ని ఉద్ధరించేందుకు వచ్చిన మహానుభావుడన్న రీతిలో మోడీని సోషల్ మీడియా వేదికగా పొగగడ్తలతో ముంచెత్తే ప్రచారం మాత్రం సాగుతోంది. తాజాగా జీఎస్టీ భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు మోడీ ప్రభుత్వం భరోసాగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులు కుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించ డంలోనే కాలం గడుపుతున్నారు. కనీసం ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అయినా దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్టాలి. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. మంచిరోజులు ముందున్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ వల్ల ప్రజలకు మంచిరోజులు పోయాయి. ప్రధాని మాటల్లో మాత్రమే వినిపించే 'అచ్ఛేదిన్' వస్తాయో లేదో గానీ ప్రస్తుతం పరిస్తితులు మాత్రం దేశాన్ని కలవరపెడుతున్నాయి. దుర్భరపరిస్థితులు ఎదుర్కొంటున్నారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...


-ఎడిటర్.

## మళ్ళీ మొదలైన వైభవం

ఎర్రటి ఎండ నడి నెత్తిన చురకలు పుట్టిస్తోంది.తాగిన నీళ్ళంతా మనిషిని నిండుగా స్నానం చేయిస్తున్నాయి.

ఓపక్క ఆయాసం మరో పక్క కడుపు నిపుకోవడం కోసం పోరాటం లో నెత్తికి ఇటుకల గోళం ఎత్తుకొని మెస్త్రీకి ఇవ్వడం కోసం వెళ్తోంది రమణమ్మ .ఇంతలో ఎవరో గట్టిగా కేకలు వేశారు "మజ్జిగ తాగి పోదూరండి" అని,కాస్త తడి తెచ్చుకుందా మనుకొని అందరూ అక్కడికి చేరుకున్నారు.

ఎవరో చల్లటి మజ్జిగ ,చిక్కటి మజ్జిగ గ్లాసు నిండా పోసి ఇస్తున్నారు.ఒక్క గుక్క నోట్లో పోసుకోగానే ప్రాణం లేచొచ్చిన ట్లైంది.గతం కళ్ళ ముందు గబుక్కున ప్రత్యక్ష మైంది .ఒకప్పుడు ఊర్లో మూడుపుటలా తినే రమణమ్మ భర్త పెళ్ళైన మూడేండ్లకే చనిపోయాడు.ఆయన బ్రతికున్నప్పుడు



ఊర్లోని బర్రెలను మేపేవాడు. రోజు ఉదయం సద్దెన్నం మూటక ట్టుకొని,ఓ నల్ల గొడుగు వీపుకు తగిలించుకుని ,పెద్ద ప్లాస్టిక్ బాటిలుకు గొనె పట్ట పేలిక కట్టి మొదట తన బర్రెను గాటి నుంచి తీస్తే ఊర్లో ఒక్కొక్కటి వచ్చి చేరేవి.

వాటిని అదిలించే పని కూడా చాలా తక్కువ అవి ఇప్పటికే బాగా దారి మరిగాయి. చెప్పిన మాట చెప్పినట్లు వింటాయి. ఒక్క సోమయ్యది తప్ప మిగిలినవన్నీ వాటి దారిలో అవి పోతుంటాయి.అలా ఎండనక ,వాననక తిరిగి వొళ్ళు చెడిపోయింది . పొట్టలో విపరీతమైన నొప్పి వచ్చి ఆసుపత్రికి పోయేలోపే చనిపోయాడు.

అప్పటి నుండి ఆమె అన్ని సంకుర్చుకోవడం మొదలు పెట్టింది.మొగుడు పోయాడు కదా ఇంటికి వచ్చేయి అని అమ్మ ,అయ్య ఎంత మొత్తుకున్నా వినలేదు .ఆయన పోయినా ఇదే నా చోటు అని గట్టిగా నమ్మి నడిచిన అభినవ మహిళ రమణమ్మ.రాను రాను పరిస్థితులు మారిపోయాయి.ఊళ్ళో అందరూ బర్రెలు అమ్మేసారు. ఇక ఉన్న ఒక్క బఱ్ఱె సరైన మేత లేక బక్కచిక్కి చనిపోయింది.పంట పొలాలు పండించే నాధుడే కారువైనాడు.

ఇప్పుడు నిజంగానే ఒంటరి ఐన రమణమ్మ బ్రతుకు తెరువు కోసం పట్నం వచ్చేసింది..తెల్లరుగట్టునే సెంటరులో నిలబడితే ఎవరో ఒకరు పనికి పిలుచుకు వెళ్తారు.సాయంత్రానికి ఓ రూక కళ్ళ చూస్తూ గడుపుతోంది.

ఓ రోజు పనికి పోదామని బయటకు వచ్చింది రమణమ్మ.అప్పుడే నవ్వుతూ ఎదురొచ్చింది శాంతమ్మ "పనికి పోతాండావ ,నేను నీ కోసమే వచ్చినా "అంటూ చేయి పట్టుకొంది .
"చెప్పు ఇంకా పోలేదులే"అంది రమణమ్మ.
"ఏం లేదు నేను పనికి పోయే ఇంటి ఓనరు ఓ గోశాల పెట్టాలను కుంటున్నాడు.అక్కడ పశువులను చూసుకోవడానికి ఓ మనిషి కావాలని అడిగాడు,నాకు వెంటనే నువ్వు గుర్తుకు వచ్చావు,ఏంటి పనికి వస్తావా?" అంటూ మాట నిలపక ముందే శాంతమ్మ పట్టుకున్న చేయిని గట్టిగా పట్టుకుంది రమణమ్మ.

ప్రాణం లేచొచ్చింది ఈ నగరంలో తనకు,తన భర్తకు ఇష్టమైన పని దొరకడంతో కళ్లలో నీళ్లు తిరిగాయి.
వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనిలోకి చేరింది.రమణమ్మ చేరిన వారం రోజులకి ఓ బర్రెను తెచ్చి కొట్టంలో పెట్టాడు యజమాని.ఇక రమణమ్మ ఆనందానికి అవధులు లేవు.పనిలో పరమాత్మ ను చూసినట్టు ,గత వైభవాన్ని సంతరించుకున్న రాణిలా ,మూగ జీవాలకు అమ్మలా మారింది.

– సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907

# భీష్మ ఏకాదశి పర్వదినం

మాఘ శుద్ధ అష్టమి నాడు భీష్మాచార్యుని ఆత్మ శ్రీకృష్ణునిలో లీనమైంది. భీష్ముడు మోక్షం పొందిన తర్వాత వచ్చిన మాఘ శుద్ధ ఏకాదశిని "భీష్మ ఏకాదశి", "మహాఫల ఏకాదశి", "జయ ఏకాదశి" అని అంటారు. మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశి విష్ణుప్రీతి కరమైన మహాపర్వం. ఈ రోజున నారాయణార్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ, జప ఉపవాసాదులు విశేష ఫలాలను ఇస్తాయి. భీష్మ నిర్యాణానంతరం వచ్చిన ఏకాదశి కనుక ఈ భాగవత శిఖామణి పేరున ఈ ఏకాదశిని 'భీష్మ ఏకాదశి" అని పిలుస్తారు.

అసలు భారతంలో భీష్మునిది ఒక ప్రత్యేకమైన పాత్ర. శీలంలో, శౌర్యంలో, నీతిలో, నిష్ఠలో భీష్మునికి సాటి భీష్ముడే. చిన్నతనం నుంచీ ఆయన త్యాగపురుషుడే. తండ్రి కొరకు స్వసుఖాన్నీ, రాజ్యాన్నీ అన్నీ వదులుకున్నవాడు భీష్ముడు తప్ప మరొకరు లేరు. శ్రీకృష్ణుడు కేవలం నరుడు కాదని, ఆయన సాక్షాత్తు పురుషోత్తముడైన శ్రీమన్నారాయణుడని శ్రీకృష్ణుని సమకాలికులలో ఎరుక గల్గిన అతికొద్ది మందిలో భీష్ముడు ముఖ్యుడు. తనకు తెలిసిన ఆ విజ్ఞానాన్నంతా ధర్మజునకు బోధించాడు.

58 రోజులు అంపశయ్యపై పవళించి ఉత్తరాయణ పుణ్య తిథికోసం వేచి ఉన్న, ధ్యాన సమాధి స్థితిలోనున్న భీష్ముడు, ఎవరో తన దగ్గరకు వచ్చిన అలికిడికి వాలివున్న కను రెప్పలను భారంగా పైకెత్తి చూసాడు. పాండవులు, శ్రీకృష్ణుడు కనిపించారు. అంతిమ క్షణాల్లో
మాధవుని ముఖారవింద దర్శనం ఆ కురువృద్ధునికి ఆనందం కలిగించింది. భక్తిగా చేతులు జోడించగా, పాండవులు ఆ జ్ఞాననిధికి పాదాభివందనం చేశారు. మౌనంగానే వారిని ఆశీర్వదించాడు భీష్ముడు. అప్పుడు ధర్మరాజు వినయంగా చేతులు జోడించి, "పితామహా! సంగ్రామ ఫలమైన విజయ లక్ష్మిని వరించానన్న మాటేగానీ, మానసిక విజయాన్ని వరించలేక పోయాను. నాకు మానసిక శాంతి కలిగే మార్గాన్ని ఉపదేశించు. ఈ విశ్వంలో గొప్పదైవం ఎవరు? ఎవరిని కీర్తిస్తే సుఖసంతోషాలు లభిస్తాయి. ఎవరిని అర్చిస్తే సకల శుభాలు కలుగుతాయి? ఎవరిని శరణుకోరితే ఈ భయంకర సంసార సాగరం నుంచి విముక్తి కలుగుతుంది?" అని ప్రశ్నించాడు.

భీష్ముడు చిరునవ్వుతో ధర్మజుని వైపు చూసి ... తన చూపులను వాసుదేవుడైన శ్రీకృష్ణునిపై నిలిపి, "ధర్మజా! నీ సందేహాలన్నింటికీ నా చివరి సమాధానం, లీలా మానుష విగ్రహుడైన ఈ శ్రీకృష్ణుడే" అంటూ చేతులు జోడించి, "జగత్ ఏభుం దేవదేవమనంతం పురుషోత్తమం" అంటూ



ప్రారంభించి, "విశ్వం విష్ణుర్వషట్కారో భూత భవ్య భవత్రభుః" అంటూ విష్ణసహస్ర నామావళిని వేయి విధాలుగా కీర్తిస్తూ, విశ్వకళ్యాణ కాంక్షతో ఈ మానవాళికి అందించాడు. అదే ఏకాగ్రతతో శ్రీకృష్ణుని చూస్తూ "ఊర్ధ్వలోక ప్రయాణానికి అనుమతి ఇమ్మని కోరాడు. శ్రీకృష్ణుడు దీవిస్తూ "గాంగేయా! నీ భక్తిపారవశ్యం నాకు ఆనందం కలిగించింది. మాఘశుద్ధ ఏకాదశి తిథిని నీ సంస్మరణదినంగా నీకు కానుక యిస్తున్నాను. మహామహులకు లభించే శాశ్వత పుణ్యలోకాలు నీకు లభిస్తాయి" అని పలికాడు. మాఘశుద్ధ అష్టమి తిథి రోజున భీష్ముని ఆత్మ ఈ భౌతిక ప్రపంచాన్ని వీడి పరమాత్ముడైన శ్రీకృష్ణునిలో లీనమైంది. మహా భారత యితిహాసం.లోని ఓ మహామహుని మహాప్రస్థానం అలా ముగిసింది.

విష్ణు సహస్రనామం ఎప్పుడు పఠించినా పుణ్యం కలుగుతుంది. ముఖ్యంగా భీష్మ ఏకాదశినాడు గనుక విష్ణు సహస్రనామం పారాయణం చేస్తే ఆ ఫలితం అనంతంగా ఉంటుంది. అనుకున్న పనులు నిర్విఘ్నంగా నెర వేరుతాయి. భోగభాగ్యాలు కలుగుతాయి. సర్వ పాపాలూ హరిస్తాయి. పుణ్యగతులు లభిస్తాయి. ముఖ్యంగా విష్ణు సహస్ర నామ జపం, ధ్యానం వల్ల భయం తొలగుతుంది, శుభం కలుగుతుంది. గణపతిని, వ్యాస భగవానుని, కురు పితామహుని, పాండవులను, తల్లి తండ్రులను, గురువులను భక్తీ పూర్వకంగా స్మరించి, ఈ దివ్య నామములను జపిస్తే, పరమాత్ముని ధ్యానిస్తే, ఈతి బాధలనుండి విముక్తి కలుగుతుందని శాస్త్ర వచనం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# వైసిపితో అమీతుమీకే టిడిపి సిద్ధం

## బాబును రాజకీయంగా దెబ్బతీసే ప్రయత్నాల్లో జగన్

అమరావతి,ఫిబ్రవరి11 :
ఎపిలో అధజకార వైసిపితో అమీతుమీ అన్నంతగా విపక్ష టిడిపి రాజకీయాలు నెరపుతోంది. ఇటీవలి అనేక అంశాల్లో టిడిపి అనుసరిస్తున్న తీరుతో రాజకీయాలు తారాస్థాయికి చేరాయి. బాబు విశాఖకు వ్యతిరేకం అన్న ముద్ర వేస్తున్న వైసిపి విశాఖను రాజధాని చేయాలన్న పట్టుదలతో అమరావతిని పక్కన పెట్టారు. దీనిపై కోర్టులో కేసు తేలాల్సి ఉంది. అమరావతి ఉద్యమం కూడా తారాస్థాయికి చేరింది. విశాఖ ఉద్యమం కూడా నివురుగప్పిన నిప్పులా ఉంది. ఈ క్రమంలో విశాఖ రాజధానికి బాబు వ్యతిరేకం అంటూ ప్రచారం కూడా చేశారు. మొత్తంగా ఇప్పుడు వైసిపిని టిడిపి టార్గెట్ చూస్తూ పోతున్నది. మరోరెండేళ్ల తరవాత కానీ ఎన్ఇనకలు లేవు. ఈ క్రమంలో బిజెపి,జనసేనలు కూడా తమవంతుగా పోరాడుతున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వైసిపిని మట్టి కరిపించేందుకు ఇదే మార్గమని వాదిస్తున్న వారూ ఉన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టో, నవరత్నాలూ అంటూ ఒక్కోటి అమలు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. డబ్బుల పందేరంతో ఆర్థిక స్థితి పూర్తిగా దిగజారి పోయింది. పాలనలో బిజీగా ఉంటూనే టిడిపిని అడ్డుకునేలా వైసీపీ నేతలకు జగన్ దిశానిర్దేశం చేస్తున్నట్లుగా ఉంది. మొత్తం అన్ని జిల్లాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు అంతర్గత కలహాలు వీడి పార్టీకోసం పనిచేయాలని గట్టిగానే శ్రేణులకు ఆదేశాలు ఇస్తున్నారు. గుంటూరు జిల్లాలో అనేక మంది ప్రజాప్రతినిధుల మధ్య నిప్పులేకుండానే తగలపడేంతగా విభేదాలు రాజుకున్నాయి. గతంలో తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి, ఎంపీ నందిగం సురేష్ మధ్య విభేదాలు సీఎం వరకూ వెళ్లాయి. తాజాగా నరసరావుపేట ఎంపీ, ఆ పరిధిలోని మహిళ ఎమ్మెల్యే మధ్య విభేదాలు రచ్చరచ్చయ్యాయి. పార్టీ పెద్దలు నచ్చజెప్పడంతో అప్పటికప్పుడు సైలెంటయినా, లోలోపల వారిద్దరూ ఇంకా రగిలిపోతూనే వున్నారన్న చర్చ జరుగుతోంది. ఇక, తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గంలో తోట త్రిమూర్తులు, ఎమ్మెల్యే చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. అలాగే, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి, ఎమ్మెల్యేలకీ మధ్య ఆధిపత్యపోరు నడుస్తోందని తెలుస్తోంది. కర్నూలులోఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య నువ్వానేనా అన్నట్టుగా యుద్ధం సాగుతోంది. ప్రతి జిల్లాలో ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధుల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. నేతల విభేదాలతో కార్యకర్తలు సైతం వర్గాలుగా విడిపోతున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి జగనేమో నేతలందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశాలిస్తున్నారు. కానీ నేతలేమో బాహాటంగానే తమ విభేదాలను ప్రదర్శిస్తున్నారు. టిడిపిని అడ్డుకోవడం ద్వారా అందరినీ ఒకతాటిపైకి తెచ్చేందుకు యత్నిస్తున్నారు. ప్రధాన కర్తవ్యం టిడిపిని ఎండగట్టడం అన్న సూత్రంతో ముందుకు సాగాలని నిర్ణయించడంతో అడ్డుకుంటున్నారు. ఇకపోతే నేతల అరెస్ట్‌తో వైసిపి తీరుపైనా ప్రజల్లో అసహనం నెలకొంది. టిడిపి నేతలను ఏదో ఒక కారణంతో అరెస్ట్ చేసి వేధించడం పనిగా పెట్టుకున్నారు.

# మానవుల్లో ఐక్యతను చాటుతున్న సహస్రాబ్ది !

హైదరాబాద్,ఫిబ్రవరి11 : రంగారెడ్డి జిల్లా



ముచ్చింతలల్‌ఓ సమతా మూర్తి సహస్రాబ్ది ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగగా సాగుతున్నాయి. సామాన్యులు సైతం అక్కడకు వెళ్లి మూర్తిని దర్శించుకోవాలన్న తపనను కనబరు స్తున్నారు. అలాగే రాజకీయ,ఆధ్యాత్మిక ప్రముఖులు కూడా రోజూ విచ్చేస్తున్నారు. ముచ్చింతల్కు వచ్చిన అయోధ్యకు చెందిన ఓ ధర్మాచార్యుడు – భారతంలోని ఓ అద్భుత సంఘటన గుర్తు చేశారు..ధర్మరాజుకి యక్షుడు ఓ ప్రశ్న సంధిస్తాడు... దిక్కుల్లో ఏది అత్యుత్తమమైంది? నువ్వు ఏ దిక్కులో వెళతావు? అని... ధర్మజుడు క్షణమైనా తడుముకోకుండా – జ్ఞానస్వరూపుడైన ఆచార్యుడు చూపిందే అసలైన దిక్కు... నేను వెళ్లేది అదే దిక్కు అని ఠక్కున చెబుతాడు... ఇది చాలామంది వినే వుండొచ్చు.. కాని ఈ ఒక్క ముక్క జవాబులోనే జీవితాన్ని సార్థకం, ఫలప్రదం చేసేంత శక్తి వుందన్న నిజం అంత సులభంగా తట్టదు...! అవును..జీవితాన్ని సఫలం చేసే సన్మార్గాన్ని చూపేదే అసలైన దిక్కు.. అట్లాంటి మార్గాన్ని చూపేందుకే ఇవాళ 216 అడుగుల ఎత్తులో జగదాచార్యులు రామానుజులు సుప్రతిష్ఠితులయ్యారు...! ప్రపంచానికే దిశా నిర్దేశర చేస్తూ...! ప్రధాని మొదలుకొని రోజూ వస్తున్న రాజకీయ ప్రముఖులదాకా అందరూ చెపుతున్నదొక్కటే... ఆచార్యుని నీడలో తమకో దివ్య ప్రేరణ అనుభూతికి వచ్చిందని... రాజకీయాల్లో తాము వెళ్లాల్సిన దిక్కేదో వారిచ్చిన స్ఫూర్తితోనే నిర్ణయించుకుంటానీ... అంటున్నారు. ఇవాళ ప్రపంచాన్ని ముఖ్యంగా యూత్‌ని అమితంగా ప్రభావితం చేస్తున్న స్పిరిట్యువల్ గురు రవిశంకరే – జగతికి ఇవాళ రామానుజుల స్ఫూర్తే వెలుగుల బావుటా అని పారవశ్యంతో చెప్పారు... స్నానానికి వచ్చేప్పుడు బ్రాహ్మణ శిష్యుడి భుజాన్ని ఆసరా చేసుకొని నడిచే రామానుజులు స్నానం చేసి వెళ్లేప్పుడు నిమ్న కులస్తుడి భుజంపట్టుకొని నడిచి వెళ్లడం చూసి ఇదేం చోద్యమని అడిగారట కొందరు ఛాందసులు... బ్రాహ్మణుడి ఆసరాతో వచ్చి శారీరకంగా స్నానం చేశానేమో గాని... నేను పెద్దకులం వాణ్ణి అనే మనసు తాలూకు మాలిన్యాన్ని ఈతడి ఆసరా తీసుకోవడంతో కడిగేశాను అన్నారట రామానుజులు...! స్వయానా రక్షణమంత్రి రాజ్ నాథ్ చెప్పిన సంఘటన ఇది.. మానసిక శుద్ధత స్నానంతో కాక సాటి మనుషులకు అత్యంత దగ్గరైతేనే వస్తుందన్న ఆచార్యుల సమతా సందేశం బహుశా అందరినీ కదిలించి ఉంటుంది. రాజ్ నాథ్ సింగ్... మాత్రమే కాదు ఎందరెందరో తలపండిన, కాకలుతీరిన రాజకీయ పెద్దల ఆలోచనల్లో ఆచార్యులు కొలువుతీరుతున్నాడు... ఇది సహస్రాబ్ది శుభ సంకేతం. ఇలా అందిరీన అదీ ప్రజలను ఏకం చేస్తున్న ఏకైక ఉత్సవంగా ఇది నిలిచిపోతుందని ఆశిద్దాం.

### ఆప్ అధికారంలోకి వస్తే

# ఉచిత విద్యుత్

## గృహాలకు నిరంతర విద్యుత్ సరఫరా

## బడ్జెట్‌లో నాలుగో వంతు విద్యకు కేటాయిస్తాం

## ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన అరవింద్ కేజ్రీవాల్

డెహ్రాడూన్,ఫిబ్రవరి11(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శుక్రవారం తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. మ్యానిఫెస్టోలో రాష్ట్ర ప్రజలపై ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ వరాల జల్లు కురిపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్ర బ్జడెబడ్జెట్‌ను అయిదు రెట్లు పెంచుతామని, అవినీతిరహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌లో నాలుగో వంతు విద్యకు కేటాయిస్తామని ఆప్ స్పష్టం చేసింది. ప్రతినెలా 300 యూనిట్ల వరకూ ఉచిత్ విద్యుత్ ఇస్తామని, అన్ని గృహాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామని పేర్కొంది. ప్రతి కుటుంబానికి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చే వరకూ నెలకు రూ 5000 అందచేస్తామని భరోసా ఇచ్చింది. 18 ఏండ్లు పైబడిన మహిళలకు నెలకు రూ వేయి అందిస్తామని పేర్కొంది. ఉత్తరాఖండ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సైతం ఐఐటీ, ఎయిమ్స్‌లో చేరేలా నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇచ్చింది. వృద్ధులకు ఉచిత తీర్థయాత్రలు కల్పిస్తామని ఉత్తరాఖండ్‌ను హిందువుల ఆధ్యాత్మిక రాజధానిగా మలుస్తామని మ్యానిఫెస్టోలో ఆప్ పేర్కొంది. మాజీ సైనికులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, బిపిన్ రావత్ పేరిట ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణా సంస్థ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఉత్తరాఖండ్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పుతామని పేర్కొంది. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో పిబ్రవరి 14న జరగనుండగా మార్చి 10న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. 2017లో జరిగిన ఎన్నికల్లో ఉత్తరాఖండ్‌లో 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 57 స్థానాల్లో గెలుపొందింది. తాజా ఎన్నికల్లో విజయంతో మరోసారి అధికార పగ్గాలు చేపట్టాలని పాలక బీజేపీ పావులు కదుపుతుండగా, ప్రభుత్వ వ్యతిరేకతను సొమ్ము చేసుకుని అందలం ఎక్కాలని విపక్ష కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఆప్ సైతం ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా సత్తా చాటాలని సన్నద్ధమవుతోంది.

# పాలిటెక్నిక్ ప్రశ్నాపత్రం లీక్

మొదటిపేజీ తరువాయి..

లీక్ సంబంధించి కాలేజ్‌పై బోర్డు సెక్రటరీ ఫిర్యాదు చేశారు. దీంతో స్వాతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాలేజ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 8, 9వ తేదీల్లో జరిగిన పరీక్షలను సాంకేతిక విద్యామండలి రద్దు చేసింది. రద్దయిన పరీక్షలను ఈ నెల 15, 16వ తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించారు. స్వాతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని




కూడా రద్దు చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన స్వాతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీకి షోకాజు నోటీసులు జారీ చేశారు. కాలేజీ అనుమతి ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని విద్యామండలి ప్రశ్నించింది. వారంలోగా వివరణ ఇవ్వాలని కాలేజీ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ కాలేజీకి చెందిన ముగ్గురు సిబ్బందిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను సాంకేతిక విద్యామండలి కోరింది. కళాశాలలో డిపార్ట్‌మెంట్ అబ్జర్వర్‌ను సస్పెండ్ చేశారు. అయితే ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు జిల్లా కాలేజీల ప్రిన్సిపల్స్ గుర్తించారు.

## డిజిటల్ కరెన్సీతో మరింత సమర్థవంతమైన చవకైన నగదు

# నిర్వహణ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. క్రిప్టోకరెన్సీ లావాదేవీల ద్వారా వచ్చే లాభాలపై పన్ను విధించే సార్వభౌమ హక్కు ప్రభుత్వానికి ఉందని స్పష్టంచేశారు. దీనికి క్రిప్టోకరెన్సీల చట్టబద్ధతతో సంబంధం లేదని అన్నారు. వ్యక్తి ఆదాయపు పన్ను స్లాబ్‌తో సంబంధం లేకుండా క్రిప÷-టోకరెన్సీ బదిలీలపై ద్వారా వచ్చే లాభాలపై 30 శాతం పన్ను విధించే ప్రతిపాదనను బ్జడెట్‌లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో దేశంలో క్రిప్టోకరెన్సీలకు చట్టబద్దత వచ్చినట్లేనని పలువురు భావించారు. బడ్జెట్‌పై రాజ్యసభలో జరిగిన చర్చకు మంత్రి శుక్రవారం సమాధాన మిచ్చారు. ఈ సందర్భంగా ఆమె క్రిప్టో పన్ను అంశాన్ని ప్రస్తావించారు. 'క్రిప్టో కరెన్సీ లావాదేవీలు చట్టబద్ధమా .. కాదా అన్న ప్రశ్న తర్వాత. కానీ ఆ లావాదేవీలద్వారా పొందే లాభాలపై పన్ను విధిస్తాం. ఎందుకంటే అది ప్రభుత్వానికి ఉన్న సార్వభౌమ హక్కు. క్రిప÷-టో కరెన్సీలపై నిపుణులతో సంప్రదింపులు అభిప్రాయాలు సేకరించిన తర్వాత క్రిప్టో కరెన్సీలను నిషేధించాలా.. వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటాం. ఇప్పుడే దానిపై ఎలాంటి చర్యలు చేపట్లేదు' అని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ నెల 1న ప్రవేశపెట్టిన 2022 23 కేంద్ర బ్జడెట్‌లో క్రిప÷-టో లావాదేవీలపై 30 శాతం పన్ను విధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ లావాదేవీలను చట్టబద్ధం చేసినట్లే అని మదుపర్లు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి శుక్రవారం స్పష్టత ఇచ్చారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టడంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. డిజిటల్ కరెన్సీతో మరింత సమర్థవంతమైన చవకైన నగదు నిర్వహణ చేపట్టవచ్చని ప్రకటించారు. అయితే ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలు ఆర్థిక అస్థిరతకు దారితీస్తాయంటూ గతంలో రిజర్వ్‌బ్యాంక్ ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంలో గవర్నర్ శక్తికాంత దాస్ కూడా క్రిప్టోకరెన్సీపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ స్థిరత్వాలకు ఈ కరెన్సీ ముప్పని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇన్వెస్టర్లను హెచ్చరించారు. అటువంటి ఆస్తులకు ఎటువంటి అంతర్లీన విలువా ఉండదని అన్నారు. క్రిప÷-టో కరెన్సీ.. తులిప్ పువ్వుకన్నా తక్కువేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన 17వ శతాబ్దంలో వచ్చిన 'తులిప్ మ్యానియా'ను గుర్తుచేశారు. కాగా, భారత్‌లో సుమారు 15 మిలియన్‌ల నుండి 20 మిలియన్‌ల క్రిప÷-టోకరెన్సీ పెట్టుబడిదారులు ఉన్నారని, మొత్తం క్రిప÷-టోకరెన్సీ రూ. 40వేలకోట్లు ఉంటుందని నిపుణుల అంచనా. మొదటి దశ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. దీంతో శుక్రవారం పార్లమెంట్ ఉభయ సభలు మార్చి 14 నాటికి వాయిదా పడ్డాయి. జనవరి 31న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగంతో ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. గత నెల 31న లోక్‌సభ, రాజ్యసభల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను, ఈ నెల 1న 2022-23 బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన, బడ్జెట్ పైన ఉభయ సభల్లో చర్చ జరిగింది. ఉభయ సభల్లో ఎటువంటి అంతరాయాలు జరగలేదు. రాజ్యసభలో నిర్ణీత షెడ్యూల్ కంటే అరగంట సేపు ఎక్కువే సభా కార్యకలాపాలు జరిగాయి. రాజ్యసభలో 51 స్టార్ ప్రశ్నలు, 50 ప్రత్యేక ప్రస్తావనలు, 70 జీరో అవర్ అంశాలు లేవనెత్తినట్లు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తెలిపారు. అనంతరం సభను మార్చి 14 నాటికి వాయిదావేశారు. బడ్జెట్ సెషన్ మొదటి దశలో సభ్యులందరూ చురుగ్గా పాల్గొని, సానుకూల సహకారం అందించారు. కరోనా సవాళ్లు ఉన్నప్పటికీ సభ్యులు తమ రాజ్యాంగపరమైన బాధ్యతలను నిబద్ధతతో సభలో అర్ధరాత్రి వరకు పనిచేయడం ద్వారా నెరవేర్చారు. తద్వారా సభా నిర్వహణ 121 శాతం అధిక ఉత్పాదకతను సాధించగలిగామపి అనిలోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. సభలో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు కేటాయించిన 12 గంటలకు బదులు 15 గంటల 13 నిమిషాల పాటు చర్చ జరగ్గా, అందులో 60 మంది సభ్యులు పాల్గొన్నారు. మరో 60 మంది సభ్యులు తమ ప్రసంగాలను సభ టేబుల్‌పై ఉంచారు. సాధారణ బ్జడెట్‌పై చర్చకు కేటాయించిన 12 గంటల బదులు, మొత్తం 15 గంటల 33 నిమిషాల చర్చ జరిగింది. ఇందులో 81 మంది సభ్యులు పాల్గొన్నారు. 63 మంది ఇతర సభ్యులు తమ ప్రసంగాలను టేబుల్‌పై ఉంచారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కేరళ, పశ్చిమ బెంగాల్, జమ్ముకాశ్మీర్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభలో వాకౌట్ చేశాయి. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, డిఎంకె, ఆర్ఎస్‌పి, టిఎంసి తదితర పార్టీలు వాకౌట్ చేశాయి. యోగి ఆదిత్యనాథ్ చేసిన ప్రకటనపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ రాజ్యసభలో రూల్ 267 కింద ఇచ్చిన బిజినెస్ నోటీసును సస్పెండ్ చేశారు.

# దర్బార్ అంటే పారదర్శకతకు పర్యాయం

## పూర్వకాలంలో దర్బార్ అంటే వేరే అర్థం

## రాజ్‌భవన్‌లో పునరుద్ధరించిన దర్బార్ హాలు

## ప్రారంభించిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్




ముంబై,ఫిబ్రవరి11: స్వాతంత్ర్యానికి పూర్వం దర్బార్ అంటే రాచరికానికి సంబంధించిన పదమని, స్వాతంత్ర్యానంతరం దీని ఆధునిక భావన పారదర్శకతను ప్రోత్సహిస్తోందని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చెప్పారు. ప్రజాస్వామ్యంలో సుపరిపాలనకు చాలా ముఖ్యమైన అంశం పారదర్శకత అని చెప్పారు. ముంబై రాజ్‌భవన్‌లో కొత్తగా పునర్నిర్మించిన దర్బార్ హాలును ఆయన శుక్రవారం ప్రారంభించారు. దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ మాదిరిగానే ముంబైలోని రాజ్ భవన్ రాజ్యాంగ చిహ్నంగా నిలిచిందని చెప్పారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశ ప్రజల ఆకాంక్షలు, ఆశలకు రాజ్యాంగ చిహ్నంగా రాజ్ భవన్ నిలిచినట్లు తెలిపారు.

మన దేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు దర్బార్ అనేది రాచరికానికి సంబంధించినదని చెప్పారు. ప్రస్తుతం ఇది ప్రజాస్వామ్యంతో ముడిపడింద న్నారు. ప్రజాస్వామిక వ్యవస్థలో సుపరిపాలనకు చాలా ముఖ్యమైనదైన పారదర్శకతను దర్బార్ ఆధునిక భావన ప్రోత్సహిస్తోందన్నారు. దర్బార్‌లో ప్రైవేటు, రహస్యం ఉండవన్నారు. ఇక్కడ అందరినీ కలుపుకొనిపోతూ అన్నీ బహిరంగంగానే జరుగుతాయన్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కూడా జనతా దర్బార్‌లను నిర్వహిస్తున్నారని తెలిపారు. కొత్త దర్బారు హాలు నవ భారతం, నవ మహారాష్ట్ర, శక్తిమంతమైన ప్రజాస్వామ్యాల చిహ్నమని చెప్పారు. మహారాష్ట్ర ఆధ్యాత్మికతకు ప్రసిద్ధి చెందినదని చెప్పారు. అదే విధంగా అన్యాయంపై సాహసోపేతంగా పోరాటాలు జరిగాయన్నారు. దేశ భక్తులు, దైవ భక్తులకు జన్మనిచ్చిన గడ్డ ఇది అని తెలిపారు. దేశంలో మహారాష్ట్ర ప్రధాన ఆర్థిక, సాంస్కృతిక కేంద్రమని వివరించారు. తన నాలుగున్నరేళ్ళ పదవీ కాలంలో తాను మహారాష్ట్రకు 12సార్లు వచ్చానన్నారు. అయితే 'భారత రత్న' లతా మంగేష్కర్ మరణంతో ఇప్పుడు పెద్ద లోటు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వారం క్రితం మనం మనకు ఇష్టమైన లత దీదీని కోల్పోయామన్నారు. ఆమె సంగీతం శాశ్వతమైనదని, రానున్న అనేక తరాలపాటు సజీవంగా ఉంటుందని తెలిపారు. ఉద్ధవ్ థాకరేమహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ, గత శతాబ్దంలో జరిగిన అనేక పరిణామాలకు దర్బార్ హాలు సాక్ష్యంగా నిలిచిందన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజా సమస్యలను ప్రస్తావించడం కోసం ఇక్కడికి సంవత్సరానికి ఒకట్రెండుసార్లు వచ్చేవాడినని తెలిపారు. నేటికీ చర్చ కొనసాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గవర్నర్, సిఎం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి రామ్‌నాథ్‌తో టెండుల్కర్ భేటీ

క్రికెట్ దిగ్గజం, భారతరత్న పురస్కార గ్రహీత సచిన్ టెండుల్కర్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుసుకున్నారు. ముంబై పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.. శుక్రవారం ఉదయం రాజ్ భవన్‌లో సచిన్‌తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం అధికారికంగా ట్విట్టర్ పేజీలో ప్రకటించింది. పలు అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చాయి. అయితే ఇది మర్యాదపూర్వక భేటీనే అని తెలుస్తోంది. కాగా రాష్ట్రపతిగా రామ్ నాథ్ కోవింద్ పదవీ కాలం ఈ ఏడాది జూలై 25తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయన పదవీకాలం మరో ఐదు నెలల సమయం మాత్రమే ఉంది. మరోవైపు ఇటీవల అండర్-19 భారతజట్టుకు 'మీకు వంద కోట్ల మందికిపైగా మద్దతు బలం ఉంది. మంచిగా ఆడి, మెరుగైన ఫలితాలు సాధించాలి' అంటూ సచిన్ పిలుపు ఇవ్వడం తెలిసిందే.

### ఉత్తమ పోలీస్ స్టేషన్ల

# ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

విచారణ, ప్రొయాక్టివ్ పోలీసింగ్, 5ఎస్ ఇంప్లిమెంట్, వర్టికల్ పర్ఫార్మెన్స్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మొదలైన రంగాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా నాలుగు విభాగాల్లో అవార్డులను అందిస్తున్నది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ కేటగిరి- 2 (151 -220), మంచిర్యాల జోన్‌లో భీమారం పోలీస్ స్టేషన్ కేటగిరి- 1 (0-150), జైపూర్ పోలీస్ స్టేషన్ కేటగిరి-3 (221-350), సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ కేటగిరి- 4 ( 350-అంతకంటే ఎక్కువ)లో ఉత్తమ పోలీస్ స్టేషన్ అవార్డును దక్కించుకున్నాయి. ఉత్తమ పోలీస్ స్టేషన్లుగా ఎంపికయ్యేలా పనిచేసిన ఏసీపీ, సీఐ, ఎస్‌హెచ్‌వో, అధికారులు, సిబ్బందిని రామగుండం సీపీ చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు.

### ఆర్టీసీ బస్టాండ్లతో క్యాబ్‌ల

# అనుసంధానం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ బస్సులో ప్రయాణించి సంస్థను ప్రోత్సహిస్తూ ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలని ప్రజలను కోరారు. ప్రజారవాణా వ్యవస్థలో భాగమైన ఆర్టీసీలో ప్రయాణికులను చేర వేదం సామాజిక భాధ్యతగా స్వీకరించామ న్నారు. ఆర్టీసీ బస్సు...మీది...మాది... మనందరిదీ అని గుర్తుచేశారు. టి-సాట్ స్టుడియోలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన సజ్జనార్ ప్రజల ప్రశ్నలకు సమాధానమిస్తూ



సంస్థ భవిష్యత్ కార్యాచరణ వివరించారు. ప్రతి రోజు 37 లక్షల మంది ప్రయాణికులను చేరవేస్తూ సేవలందిస్తున్నామని, ఇటీవలి కాలంలో 2250 బస్సులను పునరుద్దరించడంతో పాటు 850 కొత్త సర్వీసులను విడుదల చేశామన్నారు. కరోనా మహమ్మారి నుండి బయటి పడి ఆర్టీసీ సంస్థ ఇప్పుడిప్పుడే కోలుకుంటుందన్ని ఎండీ వివరించారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తే మూడు వందల ఎలక్ట్రిక్ బస్సులు నడిపే ఆలోచన చేస్తున్నామన్నారు. ముఖాముఖి సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు సజ్జనార్ సమాధానమిస్తూ సామాన్య ప్రయాణికుడిపై భారం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఏ సంస్థ మనుగడ అయినా సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని, ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలకోసం అనేక ప్రత్యేక నిర్ణయాలు చేపట్టామన్నారు.

# కలెక్టరేట్ నిర్మాణం బాగుందన్న కోమటిరెడ్డి

## యాదాద్రికి వచ్చి భువనగిరికి రాకపోవడంపై అసంతృప్తి

జనగామ,ఫిబ్రవరి11: జనగామ నూతన కలెక్టరేట్‌ను అధునాతన సదుపాయాలతో అద్భుతంగా నిర్మించారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశంసించారు. జనగామ కలెక్టరేట్



ప్రారంభోత్సవంలో ఎంపీ కోమటిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈరోజు ఎక్కడా లేని విధంగా నూతన కలెక్టరేట్‌లు నిర్మిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లోసెక్రటేరియట్‌లు కూడా ఈ విధంగా నిర్మించలేదు. జనగామ కలెక్టరేట్ భవనం అత్యంత అద్భుతంగా నిర్మించారు అని ఎంపీ కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు జనగామ జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. చేర్యాలలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సీఎంను ఆయన కోరారు. జనగామకు మెడికల్, పాలిటెక్నిక్ కాలేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండింటిని సీఎం తప్పకుండా ఇస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. కరోనా కారణంగా రాష్ట్రానికి సరైన ఆదాయం లేకపోయినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను కొనసాగిస్తోందన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టి మనం మనం కొట్లాడుకోవాల్సిన అవసరం లేదు. బస్టాండ్‌ను కూడా ఏర్పాటు చేయాలి. పరిపాలన సౌలభ్యం కోసం 33 జిల్లాలను ఏర్పాటు చేసి, సమీకృత కలెక్టరేట్ భవనాలను నిర్మించడం పట్ల సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఎంపీ కోమటిరెడ్డి పేర్కొన్నారు.

అంతకుముందు యాదాద్రిలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 15 సార్లు యాదగిరిగుట్టకు వచ్చిన సీఎం.. భువనగిరి సందర్శించకపోవడం బాధాకరమన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వాలని కోరారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని ముఖ్యమంత్రి అనడం భావ్యం కాదన్నారు. వెంటనే సీఎం కేసీఆర్ ఆ మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆగమేఘాల మీద ప్రగతి భవన్ నిర్మించిన సీఎం... 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. శనివారం భువనగిరిలో సీఎం కార్యక్రమానికి శాంతియుతంగా వెళ్తామన్నారు. ఆలేరు, భువనగిరి నియోజక వర్గాల సమస్యలను తెలుపుతామని కోమటి రెడ్డి అన్నారు.

# గోవాను పట్టిపీడిస్తున్న నిరుద్యోగం

## గోవాలో టూరిజం పునరుద్ధరణకు చర్యలు

## ఎన్నికల ప్రచారంలో రాహుల్ హామీలు

పనాజీ,ఫిబ్రవరి11: గోవా అభివృద్ధికి ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడం కీలకమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గోవాలో మైనింగ్, టూరిజం రంగాల పునరుద్ధరణకు తమ పార్టీ పాటుపడుతుందని భరోసా ఇచ్చారు. గోవా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలపై పలు హామీలు గుప్పించారు. గోవాలో నిరుద్యోగ సమస్య యువతను వేధిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు పెరిగేందుకు గోవాలో టూరిజం పునరుద్ధరణకు తాము చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మైనింగ్‌ను చట్టబద్ధంగా పునఃప్రారంభించేందుకు కసరత్తు సాగిస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మార్గోవాలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గోవా అభివృద్ధికి తమ వద్ద సరైన విజన్ ఉందని స్పష్టం చేశారు. న్యాయ్ పథకం



ప్రవేశపెడతామని, అర్హులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ 6000 జమ చేస్తామని చెప్పారు. మహిళలకు 30 శాతం ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గోవా అసెంబ్లీ ఎన్నికల్లో తాము విస్పష్ట మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గోవాను ఐటీ హబ్‌లా మలిచేందుకు కృషి చేస్తామని చెప్పారు. పార్టీలు మారే వారికి వలస పక్షులకు తాము టికెట్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. కొత్త ముఖాలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను విస్మరించారని దుయ్యబట్టారు.

గత ఐదేండ్లుగా మోదీ దేశానికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. 2014లో కోట్ల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ప్రస్తుతం ఉపాధిపై నోరు మెదపడం లేదని ఆరోపించారు. ఉద్యోగాల పేరుతో మోదీ దేశ యువతను మోసగించారని విరుచుకుపడ్డారు. దేశాన్ని పీడిస్తున్న నిరుద్యోగం, పర్యావరణం వంటి వాస్తవ అంశాలను ప్రదాని మోదీ ప్రస్తావించరని దుయ్యబట్టారు. ఇక ఈనెల 14న ఒకే దశలో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మార్చి 10న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## పాతగుట్టలో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

యాదాద్రి,ఫిబ్రవరి11: యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి క్షేత్రానికి అనుబంధంగా కొనసాగుతున్న శ్రీపూర్వగిరి లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం స్వస్తి వాచనంతో పూజలు ప్రారంభమయ్యాయి. అనంతరం రక్షబంధనం,



పుణ్యాహవాచనం చేశారు. సాయంత్రం 5 గంటలకు అంకురార్పణం, మృత్సంగ్రహణం చేయనున్నారు. తొలిపూజలో ఆలయ అనువంశిక చైర్మన్ బి.నర్సింహమూర్తి, ఈవో గీతారెడ్డి పాల్గొన్నారు.

12న ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం, వేదపారాయణాలు, సాయంత్రం 6గంటలకు భేరిపూజ, దేవతాహ్వానం, హవనం ఉంటాయి. 13న ఉదయం హవనం, సింహవాహనం అలంకార సేవ, సాయంత్రం 6 గంటలకు హవనం, రాత్రి 8 గంటలకు శ్రీస్వామివారి ఎదుర్కోలు (అశ్వవాహనం) ఉత్సవం ఉంటుంది. 14న ఉదయం 8 గంటలకు హవనం, తిరుమంజనోత్సవం, హనుమంత వాహన సేవ, సాయంత్రం 6గంటలకు హవనం, రాత్రి 8గంటలకు శ్రీస్వామివారి తిరుకల్యాణోత్సవం (గజవాహనం) ఉంటాయి. 15న ఉదయం 8గంటలకు హవనం, గరుడ వాహన సేవ, రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం చేపడతారు. 16న ఉదయం 10గంటలకు పూర్ణాతి, చక్రతీర్థం, సాయంత్రం 6గంటలకు దేవతోద్వాసన, శ్రీపుష్పయాగం, డోలారోహణం ఉంటాయి. 17న ఉదయం 9గంటలకు శ్రీస్వామివారి శతఘటాభిషేకం మధ్యాహ్నం ఒంటిగంటకు మహదాశీర్వచనం, పండిత సన్మానంతో ఉత్సవాలకు పరిసమాప్తి పలుకుతామని అన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో టి.ఆర్.ఎస్. కార్యకర్త హల్‌చల్

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామకు వస్తున్న సీఎం కెసిఆర్ ను చూడడానికి వెళ్తున్న క్రమంలో జనగామ బస్టాండ్ చౌరస్తాలో డ్యూటీ నిర్వహిస్తున్న ఎస్.ఐ. ప్రవీణ్ అక్కడ ఉన్న టిఆర్ఎస్ కార్యకర్త దుబ్బాక వీరస్వామిని దుర్భాషలాడుతూ.... పోలీస్ స్టేషన్‌కి తరలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైయ్యారు. దుబ్బాక వీరస్వామి పోలీస్ స్టేషన్ ఎదుట పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా స్థానికులు, పోలీసులు అడ్డుకున్నారు. నన్ను ఎందుకు అరెస్టు చేసి తీసుకు వచ్చారని టిఆర్ఎస్ కార్యకర్త అని చెప్పినా వినకుండా పోలీస్ స్టేషన్ కు తీసుకు రావడంపై పోలీస్ స్టేషన్‌లో గొడవకు దిగాడు. తనను అకారణంగా అరెస్టు చేసిన ఎస్సై పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని వీరస్వామి అన్నారు.



జగిత్యాల మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన 14 మంది కళాకారులకు డప్పుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. పాల్గొన్న ఎంపిటిసి మమత శంకర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు



కరీంనగర్ పట్టణంలో జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో మాడ వీధుల్లో హనుమత్ వాహన ఊరేగింపులో అద్భుతం. గరుడ పక్షి స్వామి వారి రూపంలో హనుమత్ వాహన పైన ప్రదక్షిణలు.. స్వామి వారే వచ్చి భక్తులకు ఆశీర్వాదం చేశారని సంతోషం



ఐ.ఎన్.టీ.యూ.సి.కి అనుబంధంగా ఉన్న 327 విద్యుత్ యూనియన్ నుండి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమక్షంలో రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘంలో చేరిన జిల్లా టీ.ఆర్.వి.కె.ఎస్. అధ్యక్షులు సంధ్య. పాల్గొన్న జిల్లా కార్యదర్శి రాజవీరు, డివిజన్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి డి. శ్రీధర్ తదితరులు

## సమీకృత మార్కెట్ సముదాయానికి భూమి పూజ

**కరీంనగర్, ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** కరీంనగర్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో సమీకృత మార్కెట్ సముదాయానికి నగర మేయర్ సునీల్ రావుతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాలు, బి.సి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.... కరీంనగర్ పట్టణం



దినదినాభివృద్ధి చెందుతున్నందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా నగరం నాలుగు వైపులా సకల సౌకర్యాలతో సమీకృత మార్కెట్ లు ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, నగర మేయర్ వై సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారిపై ఆత్యాచార యత్నం

**మల్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న అటెండర్ ఈ నెల 4వ తేదీన అదే గ్రామానికి చెందిన ఐదు సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి యత్నించినట్లు ఎస్.ఐ. మంద చిరంజీవి తెలిపారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.





# పండిట్ దీన్ దయాళ్ వర్ధంతి వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మానవతావాది, సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ వర్ధంతి వేడుకలను బిజేపీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ మాట్లాడుతూ.... పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ సమాజ హితానికి చేసింది ఎంతో ఉందన్నారు. ఏకాత్మ మానవతావాదిగా, సిద్ధాంతకర్తగా సమాజంలో మార్పుకై కృషి చేశారన్నారు. నేటి సమాజానికి స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి



పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ పవన్ సింగ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు రామ్, పట్టణ కోశాధికారి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి రాజు, జుంబర్తి దివాకర్, కాయితి శంకర్, చింత అనిల్, లింగంపేట శీను, కిషోర్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, చుక్క ప్రేమ్ సాగర్ తోపాటు కార్యకర్తలు ఉన్నారు.

**కరీంనగర్‌లో...**

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా స్థానిక విద్యానగర్లో పూలమాల వేసి నివాళులర్పించిన తర్వాత ప్రవీణ్ రావు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపించిన అంత్యోదయ విధానం ద్వారా అట్టడుగు ప్రజలకు ఇప్పుడు అందుతున్న ఫలాలు అప్పుడు వారు చూపించిన విధానాల ద్వారానే ఈరోజు పరిపాలిస్తున్న ప్రభుత్వాలు పరిపాలన కొనసాగిస్తున్నాయని అన్నారు. అలాగే భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే బిజెపి అతి పెద్ద పార్టీగా అవతరించి ఎలాంటి అవినీతి పరిపాలన లేకుండా కొనసాగుతుంది అంటే ఆరోజు దీన్ దయాల్ ఉపాధ్యాయ చూపించిన విధానాలే కారణమని బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎమ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండారుపు సంపత్,బిజెవైఎమ్ వెస్ట్ జోన్ కార్యవర్గ సభ్యులు న్యాత ప్రవీణ్, ఉదారం విద్యాసాగర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్లలో.....**

భారతీయ జనతా పార్టీ పూర్వపు పార్టీ జన సంఘ్ వ్యవస్థాపకులైన పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని మాదాపూర్ రోడ్ లో గల పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహం వద్ద కౌన్సిలర్ నరేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి కార్యకర్త పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పార్టీకి అంతోద్యయ, ఏకాత్మతా మానవతావాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని అదే సిద్ధాంతంతో, నేడు బిజెపి పనిచేస్తూ, అట్టడుగు వర్గాలకు, ప్రభుత్వ ఫలాలు అందేలా కృషిచేస్తుందని కౌన్సిలర్ నరేష్ పేర్కొన్నారు.

## దిగజారుతున్న ప్రజాదరణకు కేసీఆర్ సభ ఉదాహరణ

**- పొన్నాల లక్ష్మయ్య**

**జనగామ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామలో శుక్ర వారం జరిగిన సిఎం కెసిఆర్ పర్యటన పై మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పలురకాల కామెంట్స్ చేశారు. దిగజారుతున్న ప్రజాదరణకు ఈరోజు కేసీఆర్ బహిరంగ సభ ఒక ఉదాహరణ అని అన్నారు. గతంలో రెండు, మూడు సార్లు జనగామ లో పర్యటనలను కెసిఆర్ రద్దు చేసుకున్నారు. కెసిఆర్ గత ఎన్నికల్లో మెడికల్ కాలేజీ ఇస్తానని అన్నారు, ఇప్పటివరకు లేదు. మూడున్నర సంవత్సరాల క్రితం నేనే వచ్చి కొబ్బరికాయ కొడతానని కెసిఆర్ అన్నారని అన్నారు. కెసిఆర్ చెప్పింది ఎప్పుడైనా నిజం అయిందా అని ప్రశ్నించారు. నిర్బంధాల తెలంగాణ లోపల ముఖ్యమంత్రి బహిరంగ సభ జరిగిందని అన్నారు. జనగామ లో 144 సెక్షన్ పెట్టినట్లు ప్రజల్ని బయటకు రానివ్వకుండా చేశారు. ప్రతిపక్షాలను రాత్రికి రాత్రి అరెస్టు చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రభుత్వం వారి సమస్యలను చెప్పుకుంటారు మీరు వారికి అవకాశం ఇవ్వాలి అని అన్నారు. ప్రజాదరణ మీకు ఉంటే ఇంత నిర్బంధం ఎందుకు అని అన్నారు.

ఇది ఒక నియంత పాలన.

ప్రజల మాట వినకుండా పరిపాలన చేసే ముఖ్యమంత్రి ఈ దేశంలో కేసీఆర్ మాత్రమేనని అన్నారు. 8 సంవత్సరాలు అయింది కొబ్బరికాయ కొట్టలేదు. జీవో ఇవ్వడానికి ఇంత ఆర్భాటం చెయ్యాలా? దేవాదులను జాతికి అంకితం చేస్తున్నానని కెసిఆర్ అన్నారు. దేవాదులను ఎవరు ప్రారంభించారు.

ఫేజ్ వన్ ఫేజ్ 2 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేసింది. మీరు వచ్చిన తర్వాత ఎనిమిది సంవత్సరాల్లో ఎన్ని కాలువలు తవ్వించారు అని ప్రశ్నించారు.దుర్మార్గపు పనులు చేసే మీరు దేవాదుల ను దేశానికి అంకితం చేస్తున్నారా? ఈ ఎనిమిది సంవత్సరాల్లో దేవాదులలో ఖర్చుపెట్టింది ఎంత కాలువలు తీశారా? కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జనగామ జిల్లాలో 12 రిజర్వాయర్లు కట్టామని గుర్తు చేశారు. మీరు వచ్చాక కొత్తగా ఒక ఆయుకట్టు కి కూడా నీళ్లు వచ్చే విధంగా చేయలేదు కదా. చంద్రబాబు వ్యవసాయం దండగ అంటే కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసింది కదా అని అన్నారు. మేము 2004లో ఉచిత కరెంటు ఇస్తామని చెప్పడంతో వలసలు పోయిన రైతులు తిరిగి వచ్చి పంటలు పండించారు. జలయజ్ఞం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక ప్రాజెక్టులను కడితే భూముల విలువ పెరిగింది.



చంద్రబాబు ఉన్నప్పుడు భూముల విలువ పెరిగిందా. 24 గంటల కరెంటు వద్దని మీ మంత్రులే మీ నాయకులే తీర్మానం చేయలేదా?

ఎర్రవెల్లి లో 15000, 30 వేలకు కొన లేదా ఇప్పుడు ఆధారాలకు అమ్ముతావా కేసీఆర్ అని అడిగారు. ఓ.ఆర్.ఆర్., ఎయిర్ పోర్ట్, ఐటీ కంపెనీలు ఇలా ఎన్నో తీసుకొచ్చాం.. మీరు వచ్చాక ఏమైనా కంపెనీలు వచ్చాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద లక్షా యాభైవేల కోట్ల అప్పు చేశావు కదా ఒక్క చుక్క నీరు అయినా వాడుకుంటున్నామా అన్నారు.అప్పులు చేయకుండా నీళ్లు అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. మీరు ఇప్పటివరకు ఎన్ని లక్షల వరిధాన్యం సేకరించారు. 50, 60 రోజులు పెండింగ్లో పెట్టి రైతులను నాశనం చేశారు కదా. ప్రతి గింజ కొంటానని 50 రోజులు ఆలస్యం ఎందుకు చేశావు కేసీఆర్ అని అడిగారు.

ఇక్కడ వెలగబెట్ట లేదు దేశంలో వెలగబెడతావా?

సభకి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ఒక మెడికల్ కాలేజీ ఇవ్వడానికా అని అన్నారు.కొత్త జిల్లాలు ఏర్పాటు చేస్తే మొదటి కొత్త జిల్లా జనగామ అన్నాడు. కానీ చివరి జిల్లా అయిందని అన్నారు.ధర్నాలు దీక్షలు నిరసనలు చేస్తే జనగామ జిల్లా ఇచ్చారు అని అన్నారు.జనగామ బహిరంగ సభ వల్ల ఒరిగిందేమీ లేదని అన్నారు. పార్టీ కార్యాలయాలకు అసైన్డ్ భూములను గుంజుకొని పెట్టడానికి సిగ్గు ఉండాలి అని అన్నారు. నయీమ్ ఆస్తులు భూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య పరిపాలన కాదూ నిరంకుశ పరిపాలన అని పొన్నాల లక్ష్మయ్య ఎద్దేవా చేశారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**తరిగొప్పుల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ పర్యటనలో భాగంగా తరిగొప్పుల బిజెపి నాయకులను ముందస్తుగా నిన్న అర్ధరాత్రి 12 : 00 గంటలకు తరిగొప్పుల పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ



అక్రమ అరెస్టు లను నిరసిస్తూ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తాలిబన్ల పాలనను తలపించే విధంగా రాష్ట్ర పాలన కొనసాగిస్తున్నారు. ఈ జనగామ జిల్లాకు గత ఎన్నికలకు ముందు నర్సింగ్ కాలేజ్, మెడికల్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజీ, లాంటి అనేక వాటికి హామీలు ఇచ్చి ఓట్లు దండుకుని ఇంతవరకు కూడా అలాంటి వాటి ఊసే ఎత్తని ముఖ్యమంత్రి వైఖరికి నిరసనగా గౌరవ ముఖ్యమంత్రి వీటిపై స్పష్టత నివ్వాలని బిజెపి జనగామ శ్రేణులు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపడుతున్న క్రమంలో ముత్తిరెడ్డి టీఆర్ఎస్ గూండాలతో బిజెపి నాయకులపై మూకుమ్మడి దాడి చేయించడం ఇది టీఆర్ఎస్ గూండాయిజానికి నిదర్శనం అని అన్నారు.

మాటల గారడీతో అమలుకాని హామీలతో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మతోన్మాదులతో బిజెపి నాయకులపై దాడి చేయిస్తూ ఈనాడు తెలంగాణ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్న తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే గద్దె దింపాలని అన్నారు. నిన్న అరెస్టు చేసిన బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఇంతవరకు కూడా విడుదల చేయక పోవడం సిగ్గుచేటు అన్నారు. అరెస్టయిన వారిలో మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు, తలకొక్కుల శ్రీనివాస్, గంధం ఎల్లయ్య, మండల గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ముడావత్ రాజునాయక్, అలుపతి నాయక్ బూత్ అధ్యక్షులు ధనుష్ నాయక్ తదితరులు ఉన్నారు.



జనగామ బాణాపురంలో సహస్ర చండీ యాగం ద్వారా ప్రతిష్ఠించబడిన గాయల్ మాత దేవాలయానికి వచ్చి దర్శించుకున్న ఎం.ఎల్.సి. తక్కలపల్లి రవీందర్ రావు. ఆలయ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ బజాజ్ శాలువా కప్పి సన్మానించగా వారితో పాల్గొన్న కమిటీ సభ్యులు వినోద్ బజాజ్, లయన్ కృష్ణ జీవన్ బజాజ్, గీతేష్ బజాజ్, పంకజ్ బజాజ్, పూజారి త్రిలోకినాథ్ శర్మ

## విఘ్నేష్ జన్మదినం

### 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల అందచేత


**రుద్రంగి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తాటికొండ గణేష్ జ్యోతి ల కుమారుడు తాటికొండ విఘ్నేష్ జన్మదినం



సందర్భంగా "నా కలం అక్షర సత్యం ఫేసుబుక్ సోషల్ మీడియా" ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు తాటికొండ విఘ్నేష్ చేతుల మీదుగా పరీక్షల ప్యాడ్ లను అందచేశారు. ఈ సందర్భంగా నా కలం అక్షర సత్యం టీం సభ్యులు, ఉపాధ్యాయులు మాట్లడుతూ చిన్న వయస్సు లో గొప్ప ఆలోచనతో విద్యార్థుల కు ప్యాడ్ లను అందచేయడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో బొల్లోజి రవి, కోక్కుల వంశీ, పిసరి రవి, అన్వేష్ నాయక్, నరేందర్, ఉపాధ్యాయులు మహేష్, లక్ష్మినర్సయ్య, జగపతి రావు, కన్నయ్య, త్రికరుణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘ నూతన అధ్యక్షులుగా సంతోష్

**చిగురుమామిడి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మండలంలోని ముదిమాణిక్యం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నికలలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా బోయిని సంతోష్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోరిపు సదనాధం, కార్యవర్గ సభ్యులుగా బోయిని పోచయ్య, బోయిని యాదయ్య, కట్ల రాకేష్, జెరిపోతుల వెంకట్, బోయిని కృష్ణ, ప్యాట్ లక్ష్మణ్, బోయిని శ్రీను, ఏనుగందుల మధు, బోయిని శ్రీధర్, బోయిని బాలయ్య, కట్ల శ్రవణ్ లను ఎన్నుకున్నారు.



## హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆంగ్ల డిక్షనరీల పంపిణీ

**కరీంనగర్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం ఆరేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శ్రీముఖి పటేల్ జన్మదినం సందర్భంగా ఉచితంగా డిక్షనరీల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దనపురి సాగర్ మాట్లాడుతూ....




విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ ఇష్టంతో చదవాలని అప్పుడే మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతి, ఉపాద్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



సి.ఎం. పర్యటన సందర్భంగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డిని ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థానం దర్శించుకున్న తెలంగాణ అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణసమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేందర్ శర్మ. వారిని దేవస్థానం పక్షాన శ్రీ స్వామి వారి శేషవస్త్ర ప్రసాదం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఇచ్చి సత్కరించారు.



## క్రికెట్ కిట్లు అందజేసిన టిఆర్ఎస్ నాయకులు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘ యువకులకు టిఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రచార కార్యదర్శి ఆర్.ఎం.పి., పి.ఎం.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట లింబాద్రి క్రికెట్ కిట్లను క్రీడా సామాగ్రి లను అందజేశారు. ఈ సందర్భంగా పెంట లింబాద్రి మాట్లాడుతూ.... యువత క్రీడలపై ఆసక్తి చూపించాలని తద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని, అంతే కాకుండా స్పోర్ట్స్ కోటాలో పలు ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆసత్తి పెద్ద రాజము, ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్స్ క్లబ్ పి.ఆర్.ఓ. భరత్ కుమార్, దాసరి రంజిత్, రాసమల్ల గంగాధర్, పలువురు టీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ పొలస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా 'కొండల్ రావు'

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** పొలాస పొలస్తేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్ గా మర్రిపెల్లి కొండల్ రావు, వైస్ చైర్మన్ గా రంగు రాజయ్యను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశానుసారం నియమించినట్లు ఆలయ





కార్య నిర్వాహణాధికారి ధనుంజయ శర్మ తెలిపారు. శుక్రవారం రోజు పొలస్తేశ్వర స్వామి దేవస్థానంలో నూతన కార్యవర్గం ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు స్వీకరించారు. పాలక వర్గాన్ని వేద పండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. శివరాత్రి సందర్భంగా నిర్వహించు కార్యక్రమంలో సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తామని చైర్మన్ కొండల్ రావు పేర్కొన్నారు. నూతన పాలక మండలిని ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ జి. రవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. పాలేపు రాజు, పుట్ట నాగరాజు, ఎన్నాకుల అశోక్, భారతపు భూమయ్య, అటుకుల తిరుపతమ్మ, గుండేటి బేబిరాణి రాజు, కొండపల్కల వినిత, షేర్ల మహేష్, గడ్డి చిన్నమల్లయ్య, ఈర్ణం గంగారాజం, గోవర్ధన్ శర్మ, కొండ్ర రవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ, ఎం.పి. బండి సంజయ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**మల్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** మల్యాల బ్లాక్ నుండి పెగడపల్లి మండలం కేంద్రం వరకు రోడ్డు విస్తరణ పనులు కేంద్రం ప్రభుత్వం నుంచి ఎంపీ బండి సంజయ్



20 కోట్ల నిధులు సిఆర్ఎఫ్ ఫండ్ నుండి మంజూరు చేయించినందుకు ప్రధాని మోడీ, బండి సంజయ్ ల చిత్ర పటాలకు బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూ.... గత సెప్టెంబర్లో ఈ రోడ్ గురించి ఎంపీ కి విన్నవించగా స్పందించి నిధులు మంజూరు చేయించి, దశాబ్దాల నుండి ఉన్న కలని నిజం చేసిన ఎంపీ కి కేంద్ర ప్రభుత్వానికి మండల ప్రజల తరపున బీజేపీ నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రాచర్ల రమేష్, సంగని రవి, నాయకులు జనగం రాములు, కెల్లేటి రమేష్, గాజుల మల్లేశం, రాచర్ల తిరుపతి, బొట్ల ప్రసాద్, మల్లికార్జున్, గంగారాం, పిల్లి రాజశేఖర్, వకులాభరణం శ్రీనివాస్, గంగస్వామి,గునుకొండ తిరుపతి, మల్లేష్, సీను, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సుదర్శన హోమం

**ధర్మపురి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** అమ్మవారి దేవాలయ నిర్మాత, అధ్యాత్మిక కార్యానురక్తులు, సాంప్రదాయ కార్యాచరణ ఆసక్తులు, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో శనివారం ధర్మపురి క్షేత్రస్త దేవస్థానంలో సుదర్శన హోమం నిర్వహించ నున్నారు. భీష్మ ఏకాదశిని పర్వదినాన్ని పురస్కరించుకుని తే శనివారం రోజున లోక కల్యాణార్థం ఉదయం 7.30 గంటల నుండి మంత్రి కొప్పుల



ఈశ్వర్ దంపతులచే శ్రీ సుదర్శన హోమం, శ్రీ సత్యనారా యణ స్వామి వారి వ్రతము, నిత్య కళ్యాణ ఆది కార్యక్రమాలు నిర్వహిస్తారు. 108 దంపతులు పాల్గొనే ప్రత్యేక కార్యక్రమాల కోసం దేవస్థానం ఆవరణలో గల శ్రీ శేషప్ప కళావేదిక ముందు హోమగుండం తదితర ఏర్పాట్లు ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో పూర్తి అయినాయి. అనంతరం బ్రాహ్మణ సంఘ భవనంలో భోజనాదులకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# అభివృద్ధి ఓర్వలేక పిచ్చి చేష్టలు

### ఓపెన్ జిమ్ పరికరాలు ధ్వంసం

**జగిత్యాల ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ చింతకుంట మినీ ట్యాంక్ బండ్ వద్ద ఓపెన్ జిమ్ పరికరాలు, మరియు ట్రీ గార్డులను కొందరు సంఘ విద్రోహ శక్తులు ధ్వంసం చేయగా పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం మాట్లాడుతూ.... పట్టణంలో కొందరు అభివృద్ధి నిరోధకులుగా మారారని, ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడమే కొందరు లక్ష్యంగా పెట్టుకున్నారనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఒక చింతకుంటనే కాకుండా ఇతర చోట్లలో సైతం ధ్వంసం ఘటనలు మా దృష్టికి వస్తున్నాయి. చెట్లు నరకడం, జిమ్ పరికరాలు, సింథటిక్ టైల్స్ కాల్చడం వంటి పైశాచిక ఆనందం పొందు తున్నారు. పట్టణ అభివృద్ధిపై కండ్లమంటతో ఇలా వ్యవహరిస్తున్నారని, అభివృద్ధి నిరోదకులు ఎవరైనా సహించేది లేదని, ప్రజా ప్రతినిదులు,ప్రజలు ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ల బాలే లత శంకర్, పాంబాల రామ్ కుమార్, పద్మావతి పవన్, సమిండ్ల వాణి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

### హసన్ పర్తి - కరీంనగర్ రైల్వే లైన్‌ను

# తక్షణమే మంజూరు చేయండి

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బండి సంజయ్ వినతి

**కరీంనగర్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** హసన్ పర్తి నుండి హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ రైల్వే లైన్ ను వెంటనే మంజూరు చేయడంతో పాటు ఈ బడ్జెట్ లోనే



తగిన నిధులు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఈరోజు రైల్వే మంత్రిని కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, ఉద్యోగులు, చేతివృత్తుల వారు సహా సామాన్య ప్రజలు నిత్యం ప్రయాణాలు సాగిస్తు నంటారని, హసన్ ఫర్తి- కరీంనగర్ రైల్వే లైన్ ఏర్పాటైతే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. తిరుపతి -కరీంనగర్- తిరుపతి (12762/61) రైలును ప్రతిరోజు నడిపేలా చర్యలు తీసుకోవడంతోపాటు ఈ ట్రైన్ కు 'శ్రీ రాజ రాజేశ్వర సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్' గా నామకరణం చేయాలని బండి సంజయ్ సూచించారు. కరీంనగర్ నుండి పెద్దపల్లి - జమ్మికుంట - కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు కొత్త మెము ఎక్స్ ప్రెస్ రైలును ప్రవేశపెట్టాలని కోరారు. కోవిడ్ కారణంగా నిలిపివేసిన కరీంనగర్ వీక్లీ ఎక్స్ ప్రెస్ (11205/06 వయా నిజామాబాద్) రైలును వెంటనే పునరుద్ధరించాలని. కరీంనగర్ రైల్వే స్టేషన్‌లో 2వ ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేయడంతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ని నిర్మించాలని బండి సంజయ్ రైల్వే మంత్రిని కోరారు.తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటి వరకు సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలు లేనందున దీనిని దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్ నుండి నిజామాబాద్ - కరీంనగర్ మీదుగా ఢిల్లీ, హరిద్వార్ వరకు కొత్తగా తెలంగాణ సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలును ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



జగిత్యాల రూరల్ ఎమ్మార్వోగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన నవీన్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.టీ. వినయ సాగర్, ఆర్.ఐ. గంగారాం తదితరులున్నారు.

## కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్లో మందపూర్ టీంపై ఇందుర్తి టీం ఘన విజయం



**చిగురుమామిడి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** చిగురు మామిడిలో జరిగిన కెసిఆర్ క్రికెట్ మ్యాచ్‌లో మందపూర్ పై 40 పరుగుల తేడాతో విజయం సాధించిన ఇందుర్తి టీం తరుపున ఆల్ రౌండర్‌గా రాణించిన మోహన్ రెడ్డితో పాటు గెలుపొందిన టీంను అభినందించిన మాజీ జెడ్పీటీసీ అందె స్వామి, ఉప్ సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు డా. శ్రీను, ఆకుల శ్రీనివాస్, విష్ణు, రైతు సంఘం అధ్యక్షులు కంతాల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి చారి ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, బందెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో కెసిఆర్ నంబర్ వన్

### రైతుంబంధుతో దేశానికి దిశానిర్దేశం: ఎమ్మెల్యే

**మెదక్,ఫిబ్రవరి11:** సంక్షేమంలో కెసిఆర్‌ను మించిన నేత లేడని మెదక్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటి స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను పేదలు పెద్దన్నగా..,ఆడబిడ్డలకు మేనమామగా పిలుస్తున్నా రన్నారు. రైతుబంధు ద్వారా కేంద్రం కూడా ఆదిశగా పనిచేసేలా చేయడంలో కెసిఆర్ విజయం సాధించారని అన్నారు.పేదల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక ఇబ్బం దులు రాకూడదనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రారంభించారని అన్నారు. ఆడ పిల్లలంటే ఇంటికి లక్ష్మి అని, వారిని మగపిల్లలతో సమానంగా చదివించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఇంగ్లిష్ మీడియం, రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి బాలికలకు నాణ్యమైన విద్యనందిస్తున్నారని చెప్పారు. గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య పరీక్షలతో పాటు ప్రసవం అనంతరం రూ.12 వేలు, కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్నారని తెలిపారు. మహిళల కోసం మరిన్ని డ్వాక్రా పథకాలు ప్రారంభించి స్వయం ఉపాధితో అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.



కల్యాణలక్ష్మి పథకంతో పేదలకు ఆదరణ పెరిగిందన్నారు. కొత్తగా ఏర్పడిన సర్పంచ్‌ల్లో సగం మంది మహిళలే ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు. రెవెన్యూ సిబ్బంది కల్యాణలక్ష్మి పథకంతో పాటు ఆరోగ్య భద్రత వంటి పథకాలను ప్రజలకు అందించడం లో ముందంజలో ఉండాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాలు, భూ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## జెడ్పీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్అర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల జెడ్పీటీసీ గీకురు రవీందర్ తండ్రి గీకురు వీరయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి



ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి అనంతరం వీరయ్య మృతికి గల కారణాలు తెలుసుకొని వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, వెంకటేష్, సంపత్, సత్య నారాయణ, హరీశ్, కర్ణకర్, ప్రభాస్ టీమ్ జేఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి బిజెపి నాయకుల అరెస్ట్

**చిల్పూర్ ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ముఖ్యమంత్రి వస్తున్నారని బిజెపి నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అప్రజాస్వామికంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ జనగామ కి



ఇస్తానన్న వైద్య కళాశాల నర్సింగ్ కాలేజ్ పాలిటెక్నిక్ కాలేజ్ ఇలాంటివి ఎన్నో హామీలు ఇచ్చి ప్రభుత్వాన్ని నిలబెట్టుకుని ఇంతవరకు హామీలు తీర్చక పోవడం మే కాకుండా బిజెపి కార్యకర్తలు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపట్టగా టిఆర్ఎస్ నాయకులు దాడి చేసినారు. ఇది అప్రజాస్వామ్యం ప్రభుత్వం పాలనకు నిదర్శనమని అన్నారు. అరెస్టయిన వరకు చిల్పూర్ మండల ఉపాధ్యక్షుడు బోగం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా నాయకులు పోలబోయిన జొగులు, మండల ప్రధాన కార్యదర్శి గాలి రాజు ను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసినారు. తరిగొప్పుల మండల సీనియర్ నాయకులు అర్జుల అజిరెడ్డి, బెల్లం సురేష్ వీరిని రెండు రోజుల ముందు నుండి పలు పోలీస్ స్టేషన్లు తిప్పుతూ ఉన్నారు.

## బెల్లాన్నే... బంగారంగా అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

**చిగురుమామిడి ఫిబ్రవరి 11 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో ఇందుర్తి సుందరగిరి, గాగిరెడ్డిపల్లె, చిగురుమామిడి, కొండాపూర్,





ఉల్లంపల్లి, తదితర గ్రామాల్లో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. సమ్మక్క సారక్క అమ్మవార్లకు పెద్ద ఎత్తున భక్తులు నిలువెత్తు బంగారం తూకం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. నిలువెత్తు బంగారంలో సగం చక్కెర, సగం బెల్లాన్ని తీసుకొని బంధువులకు, చుట్టుపక్కల వారికి అందజేసి అమ్మవారికి మొక్కులు చెల్లించు కుంటారు.





చిల్పూర్ మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బహిరంగ సభకు భారీగా బయలుదేరిన ప్రజలు

## రాధేశ్యామ్ నుంచి
# 14 థీమ్ పార్టీ



రాధే శ్యామ్' నెలలో రిలీజ్ కాబోతుంటే ఇంకా పోస్టర్స్ ఏంటి డార్లింగ్ అని చిత్ర దర్శకుడు రాధాకృష్ణ కుమార్ అన్నారు. ఆయన దర్శకత్వంలో పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్, పూజా హెగ్డే జంటగా నటించిన పీరియాడికల్ రొమాంటిక్ సినిమా ఇది. ఈ చిత్రాన్ని మార్చ్ 11 వ తేదీన విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా మూవీ టీమ్ థీమ్ పార్టీ నిర్వహించబోతోంది కూడా. ఇప్పటికే దీనికి సంబంధించిన ఓ భారీ సెట్ కూడా సిద్ధమవుతోంది. ఈ ఈవెంట్‌కు టాలీవుడ్ సినీ ప్రముఖులు కూడా భారీ స్థాయిలో హాజరవబోతున్నారట. అయితే, ఈ సినిమాను అభిమానులు కూడా బాగానే ప్రమోట్ చేస్తున్నారు. సరికొత్త పోస్టర్లను క్రియేట్ చేసి తమ అభిమానం చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని తాజాగా డిజైన్ చేసిన పోస్టర్‌ను అభినందిస్తూ 'రాధేశ్యామ్' చిత్రం దర్శకుడు సోషల్ మీడియాలో కామెంట్స్ చేశారు. అందుకు బదులుగా 'కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేయొచ్చు కదా'.. అంటూ అభిమానులు అడుగుతున్నారు. దానికి.. 'ఒక నెలలో రిలీజ్ పెట్టుకొని ఇంకా పోస్టర్స్ ఏంటి డార్లింగ్' అంటూ..అంటూ రాధాకృష్ణ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతూ వైరల్ అవుతోంది.

# మరో క్రైమ్ థ్రిల్లర్ సినిమా ఖిలాడి

గతేడాది 'క్రాక్' సినిమాతో పోలీస్ ఆఫీసర్‌గా సూపర్ హిట్ అందుకున్న రవితేజ ఈ ఏడాది.. పక్కా క్రిమినల్‌గా రెండు షేడ్స్ కలిగిన పాత్రలో 'ఖిలాడీ'గా శుక్రవారం థియేటర్స్‌లోకి వచ్చాడు. సినిమాలొచ్చాయి. రవితేజ 'కిక్' అలాంటి సినిమానే. 'ఖిలాడి' కూడా ఈ తరహా చిత్రమే. ట్విస్టులతో రవితేజ ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలన్నీ బోరింగ్ గా అనిపిస్తాయి. సినిమా ఎటు వెళు



టీజర్, సింగిల్స్, ట్రైలర్‌తో విడుదలకు ముందే భారీ అంచనాల్ని నెలకొల్పిన ఈ సినిమా ప్రేక్షకుల్ని ఏ స్థాయిలో మెప్పించిందీ రానునరాను తెలుస్తుంది. కథలోకి వెళితూఏ..సైకాలజీ స్టూడెంట్ పూజ (మీనాక్షి చౌదరి) ఇంటెలిజెన్స్ ఐజీ (సచిన్ కేడ్కర్) కూతురు. ఓ థీసెస్ కోసం సెంట్రల్ జైల్‌లో ఖైదీ మోహన్ గాంధి (రవితేజ)ని కలుస్తుంది. చేయని నేరానికి తనకు ఎందుకు శిక్ష పడిందో వివరిస్తాడు. దాంతో కరిగిపోయిన ఆమె.. తండ్రి సంతకం ఫోర్జరీ చేసి మరీ అతడికి బెయిల్ వచ్చేలా చేస్తుంది. జైల్ నుంచి మోహన్ గాంధీ బైటికి వచ్చాకా.. అతడో పెద్ద క్రిమినల్ అన్న సంగతి అర్ధమవుతుంది. హోమ్ మినిస్టర్‌కు ఇటలీ నుంచి వచ్చిన పదివేల కోట్ల రూపాయల్ని కొట్టేయాలని ప్లాన్ చేస్తాడు. అందులో భాగంగానే అతడు జైల్లోకి వచ్చాడని.. ఆ తర్వాత బయటికి రావడానికి తనను వాడుకున్నాడని తెలుస్తుంది. ఇంతకీ ఆ పదివేల కోట్లు ఎవరివి? ఎక్కడనుంచి వచ్చాయి? ఆ డబ్బు కోసం గాంధీ ఏం చేశాడు? అతడి లక్ష్యం ఏంటి అన్నదే చిత్రకథ. క్రిమినల్ వెర్సస్ పోలీస్ కథలతో గతంలో చాలా తోందో కూడా తెలియదు. సెకండాఫ్ ప్రారంభం నుంచి రవితేజ అసలు కేరక్టర్ ఎంటర్ అయ్యాకా వచ్చే సన్నివేశాలు ఆసక్తిగా కూర్చోబెడతాయి. అక్కడి నుంచి ట్విస్టుల మీద ట్విస్టులు వచ్చి పడతాయి. మోహన్ గాంధీగా రెండు వేరియేషన్స్ కలిగిన పాత్రల్లో రవితేజ అదరగొట్టాడు. వయసు మీద పడుతున్నా కూడా తనలో ఎనర్జీ ఏమాత్రం తగ్గలేదని నిరూపించాడు. కథానాయిక డింపుల్ హయతి స్క్రీన్ ప్రెజెన్స్ అంతగా మెప్పించదు. కానీ గ్లామర్ ను మాత్రం బాగానే ఒలికించింది. మరో కథానాయిక మీనాక్షి చౌదరి నటన, గ్లామర్ పరంగా పర్వాలేదనిపించుకుంది. ఇక ఈ సినిమాలో అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన పాత్రలు మురళీ శర్మ, అనసూయ, వెన్నెల కిశోర్. ముఖ్యంగా అనసూయ నుంచి ఆ తరహా ట్విస్ట్ ను ఇంతకు ముందెన్నడూ చూసెరుగరు ప్రేక్షకులు. యాక్షన్ కింగ్ అర్జున్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గా మెప్పించారు. పెర్ఫార్మెన్స్ లోనూ, యాక్షన్ లోనూ తన మార్కుచూపించారు. ఇక హోమ్ మినిస్టర్ గా ముఖేష్ రుషి పర్వాలేదనిపిస్తాడు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం, నేపథ్య సంగీతం ఆకట్టుకుంటాయి.

# ఏజెంట్‌గా వస్తున్న అఖిల్

అక్కినేని అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ఏజెంట్. ఏకే ఎంటర్‌టైనమెంట్స్, సురేందర్ 2 సినిమా బ్యానర్లపై రామబ్రహ్మం సుంకరతో కలిసి సురేందర్ రెడ్డి స్వీయ నిర్మాణంలో



తెరకెక్కిస్తున్నాడు. స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని భారీగా పాన్ ఇండియా స్కేల్ మీద తెరకెక్కించాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన అఖిల్ పోస్టర్లు సినిమాపైన భారీ అంచనాలను పెంచాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. అఖిల్ ఈ చిత్రానికి రెమ్యునరేషన్ తీసుకోకుండా..ఈ సినిమాకు వచ్చిన కలెక్షన్లలో వాటా తీసుకుంటున్నట్లు టాక్. వరుస ఫ్లాప్స్ తరువాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాతో అఖిల్ ట్రాక్‌లోకి వచ్చాడు. ఈ చిత్రం విజయంతో ఏజెంట్ సినిమాకోసం అఖిల్ కంప్లీట్‌గా మేకోవర్ అయ్యాడు. కండలు తిరిగిన దేహంతో సరికొత్తగా కనిపించబోతున్నాడు. అఖిల్ ఈ చిత్రంలో రా ఏజెంట్‌గా పనిచేయ నున్నాడు. అఖిల్‌కు జోడిగా సాక్షీ వైద్య హీరోయిన్‌గా నటిస్తుంది. ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్‌ను మొదలు పెట్టిన చిత్రం కరోనా కారణంగా బ్రేక్స్ పడుతూ ఉంది. ఈ నెల 15నుంచి ఏజెంట్ చిత్రం తదుపరి షెడ్యూల్‌ను స్టార్ట్ చేయనుంది. ఇందులో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి కీలక పాత్రలో నటించనున్నాడు.

# అమెజాన్ ప్రైమ్‌లోకి గుడ్‌లక్ సఖి

కీర్తిసురేష్, ఆది పినిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం గుడ్‌లక్ సఖి. నగేష్ కుకునూర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని దిల్‌రాజు సమర్పణలో ఎ వర్త్ ఎ షాట్ మోషన్ ఆర్ట్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై సుధీర్ చంద్ర, శ్రావ్యవర్మ సంయుక్తంగా నిర్మించారు. జనవరి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి షోనుంచే డివైడ్ టాక్‌ను తెచ్చుకుంది. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దాంతో బాక్సాఫీస్ దగ్గర కనీస స్థాయి కలెక్షన్లను రాబట్టలేకపోయింది. జగపతి బాబు కీలకపాత్రలో నటించిన ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు. తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రానున్నట్లు మేకర్స్ వెల్లడించారు.ప్రముఖ ఓటీటీ సంస్థ అమేజాన్ ప్రైమ్‌లో ఫిబ్రవరి 12 నుండి ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో మెప్పించలేక పోయిన ఈ చిత్రం మరి డిజిటల్‌లో మెప్పిస్తుందో లేదో చూడాలి.



# హిందీలోనూ... భీమ్లా నాయక్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రానా దగ్గుబాటి హీరోలుగా రూపొందుతున్న లేటెస్ట్ మల్టీస్టారర్ మూవీ 'భీమ్లా నాయక్' హిందీలో కూడా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ కన్ఫర్మ్ చేశారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'భీమ్లా నాయక్' హిందీలోనూ విడుదల అవుతుందని తెలిపారు. ఈ సినిమాలో నిత్యా మీనన్, సంయుక్త మీనన్, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సాగర్ కే చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాకు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, మాటలను అందిస్తున్నారు. ఇక అందరూ ఈ సినిమా విడుదల తేదీ గురించి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'భీమ్లా నాయక్' మూవీ నిర్మాతలు కూడా సినిమా కొత్త విడుదల తేదీని ప్రకటించడానికి ఎలాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాను ఫిబ్రవరి 25న లేదా ఏప్రిల్ 1వ తేదీన రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు ప్రకటించారు.



## ఆసక్తి రేపుతున్న కన్నడ స్టార్
# పునీత్ చివరి సినిమా

కన్నడ సూపర్ స్టార్, దివంగత నటుడు పునీత్ రాజ్‌కుమార్ మరణం చిత్రపరిశ్రమకే కాదు కన్నడ ప్రజలకు సైతం తీరని లోటు. గతేడాది అక్టోబర్ 29న ఆయన గుండెపోటుతో మరణించగా ఇప్పటికీ ఆయన అభిమానులు, సెలబ్రిటీలు పునీత్‌ను తలుచుకుంటూ నివాళులు అర్పిస్తున్నారు. అంతేకాదు, ఆయన నటించిన చివరి సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా నుంచి టీజర్ రిలీజైంది. శుక్రవారం ఉదయం జేమ్స్ టీజర్ రిలీజ్‌చేశారు. 'ఎమోషన్స్ అనేవి వ్యాపారం కన్నా పెద్దవి' అన్న టైటిల్‌తో టీజర్ మొదలైంది. 'గన్స్ పట్టుకుని నిలబడే వంద వేస్ట్ బాడీస్ కంటే గన్నులాంటోడిని ఒక్కడిని తీసుకురండి.. ఎదురు నిలబడి కాపాడటమూ తెలుసుండాలి, ఎదురొచ్చే గుండెలో బుల్లెటు దింపడమూ తెలుసుండాలి' అన్న డైలాగ్‌తో పునీత్ పాత్రకు హైప్ ఇచ్చారు. టీజర్ చూస్తుంటే పునీత్ సెక్యూరిటీ ఏజెన్స్ ఆఫీసర్‌గా నటించినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియా ఆనంద్, విలన్‌గా శ్రీకాంత్ నటించారు. చేతన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్చి 17న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.





## వరుస ప్రాజెక్టులతో ఎన్టీఆర్ బిజీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఈ ఏడాది అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం ఆయన నటించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉండగా, ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులను లైన్ లో పెట్టాడు. అయితే అందులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రాజెక్ట్ కూడా ఉంది. ఈ సినిమా ఇంకా ఎనౌన్స్ కానప్పటికీ ఇండియాలోనే బిగ్గెస్ట్ మూవీగా రూపొందించ బోతున్నామని నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించడం హాట్ టాపిక్ గా మారింది. ఈ సినిమాలో భారీ స్థాయిలో నిర్మితమవుతుందని, ఎన్టీఆర్ కు సరిపోయే అద్భుతమైన కథను త్రివిక్రమ్ సిద్ధం చేశారని ఆయన వెల్లడించారు. ఎన్టీఆర్, త్రివిక్రమ్ సినిమా ఆగిపోలేదని, లార్జ్ స్కేల్ లో భారీ పాన్ ఇండియా మూవీని ఎ÷-లాన్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు నిర్మాత నాగవంశీ. దీంతో ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబోలో రానున్న సినిమా గురించి సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.

## నేడు ప్రేక్షకుల ముందుకు
# డిజె టిల్లు

కరోనా ఉధృతి తగ్గటంతో వాయిదా పడ్డ సినిమాలతో పాటు కొత్త సినిమాలు కూడా విడుదల అవుతున్నాయి. తాజాగా మాస్‌మహారాజ రవితేజ నటించిన ఖిలాడితో పాటు సెహరి, ఎఫ్ఐఆర్ సినిమాలు విడుదయ్యాయి. ఇక ఈ శనివారం డీజే టిల్లు విడుదలకానుంది. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నేహా శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని విమల్ కృష్ణ దర్వకత్వం వహించాడు. సితార ఎంట్టంల్గ÷నమెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రం శనివారం విడుదలకానుంది. ఇప్పటికే చిత్ర బృందం విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకులలో భారీ అంచనాలను నమోదు చేసింది. ఈ క్రమంలోనే ఈ చిత్రానికి



భారీగా థియేట్రికల్ బిజినెస్ జరిగిందని సమాచారం. ఈ చిత్రానికి థియేట్రికల్ బిజినెస్ రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 7.70 కోట్లు జరిగిందట. ఇక ఓవర్సీస్, రెస్ ఆఫ్ ఇండియా కలిపి 1.25 కోట్ల వరకు బిజినెస్ జరిగిందని సమాచారం. ఇక మొత్తం కలిపితే 8.95 కోట్ల ఓవరాల్ థియేట్రికల్ బిజినెస్ జరిగిందన్న మాట. ఈ చిత్రం క్లీన్ హిట్ సాధించాలంటే 9 కోట్ల వరకు రాబట్టాల్సి ఉంటుందట. ఈ చిత్రానికి ఉన్న క్రేజ్ చూస్తుంటే ఫస్ట్ వీకెండ్‌లోనే సినిమా బ్రేక్ ఈవెన్‌ను సాధిస్తుందని ట్రేడ్ పండితులు చెప్పుతున్నారు. గుంటూరుటాకీస్, కృష్ణ అండ్ ఈజ్ లీలా వంటి సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు సిద్ధూ జొన్నలగడ్డ. ఈయన నటించిన గత రెండు సినిమాలు ఓటీటీలోనే విడుదలయ్యాయి. డీజే టిల్లు సినిమాతో సిద్ధూ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తాడో లేదో చూడాలి మరి.

# కీర్తి గ్లామర్ డోస్ పెచేస్తోందా?

సావిత్రి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన మహానటి చిత్రంతో తిరుగులేని గుర్తింపుతో పాటు ప్రశంసల్ని జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది కీర్తి సురేష్. అయితే ఆ తరువాత చేసిన చిత్రాలేవీ ఆమెకు సరైన విజయాల్ని అందించలేకపోయాయి. కీర్తి చేసిన సీక్వెల్స్ సామి స్క్వేర్ – పందెం కోడి 2 ఎలాంటి ఫలితాన్ని అందించలేకపోయాయి. ఇక మహిళా ప్రధాన చిత్రాలుగా రూపొందిన పెంగ్విన్ – మిస్ ఇండియా.. సూపర్ స్టార్ రజనీతో కలిసి చేసిన అన్నాత్తే. మోహన్ లాల్ తో చేసిన మరక్కార్ నగేష్ కుకునూర్ గుడ్ లక్ సఖి ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయాయి. ఇందు కోసం గ్లామర్ డోస్ పెంచబోతున్నట్టుగా చెబుతున్నారు. ఇప్పటి వరకు కీర్తి సురేష్ గ్లామర్ పాత్రల్లో పెద్దగా నటించలేదు. స్వామి స్క్వేర్ లో గ్లామర్ గా కనిపించే ప్రయత్నం చేసినా అది పెద్దగా వర్కవుట్ కాలేదు కానీ తొలిసారి సర్కారు వారి పాటలో మాత్రం గ్లామర్ డోస్ పెంచేసి షాకివ్వాబోతోందట. శుక్రవారం ఈ సినిమా కోసం సిడ్ శ్రీరామ్ పాడిన కళావతి సాంగ్ ప్రోమోని మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో స్లీవ్ లెస్ బ్లౌజ్ లో సారీ ధరించి గ్లామర్ గా కనిపించింది కీర్తి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com